టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

SCAN ME

తెలంగాణ | గురువారం | 10 అక్టోబర్ | 2024 | సంపుటి | 16 సంచిక | 66 పేజీలు | 08 | వెల 6

తెలంగాణ నేతలపై బీజేపీ హైకమాండ్ సీరియస్!

- సభ్యత్వ నమోదు సమాచారం చూసి బీజేపీ ఢిల్లీ పెద్దలు షాక్?
- అనుకున్నదొక్కటి బైనది మరొక్కటి చందంగా పార్టీ సభ్యత్వ నమోదులి
- వలస నేతలకు అసలైన బీజేపీ నేతల మధ్య గ్యాప్?
- ఇలా ఐతే ఊరుకోమంటూ రాష్ట్ర బీజేపీ నేతలకు వార్నింగ్!
- ఈ విషయంలో ప్రస్తుతం రాష్ట్ర బీజేపీలో తీవ్ర స్థాయిలో చర్చ?

6

కేసీఆర్ విద్యాశాఖను పట్టించుకోలే

- సర్కారు బడులు పిల్లలను గొప్పగా తీర్చిదిద్దాలి
- ఎల్బీ స్టేడియంలో ఉపాధ్యాయ అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేత
- కొత్త టీచర్లకు ముందే దసరా పండుగ వచ్చింది
- సమాజానికి వారధులు, భవిష్యత్ నిర్మాతలు మీరే తెలంగాణ పునర్నిర్మాణంలో ప్రభుత్వ పాఠశాలల పాత్ర కీలకం
- ప్రయివేటు స్కూళ్లలో మీకంటే ఎక్కువ చదువుకున్న వారు ఉన్నారా?
- తాళి, పుస్తెలమ్మి కాన్వెంట్లకు పిల్లలు
- ఈ పరిస్థితికి కారణాలను అన్వేషించాలి
- ఒలింపిక్స్ పతకాలే లక్ష్యంగా త్వరలో స్పోర్ట్స్ యూనివర్సిటీ : సీఎం రేవంత్‌రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్

'డీఎస్సీకి ఎంపికైన ఉపాధ్యాయ అభ్యర్థులను చూస్తే దసరా పండుగ ముందే వచ్చినట్టుగా ఉంది. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో కొంచెం దెయ్యాన్ని, రెండుసార్లు గెలిపించారు. నిరుద్యోగ యువత కలలు సాకారమవుతాయని ఆశించారు. ఉద్యోగ ఖాళీలు భర్తీ అవుతాయని భావించారు. కానీ 2019 పార్లమెంటు ఎన్నికల్లో కవిత ఓడిపోతే ఆమెకు ఎమ్మెల్సీ, బోయినపల్లి వినోద్‌కుమార్ ఓడిపోతే ఆయనకు ప్రజాళికా సంఘం ఉపాధ్యక్ష పదవి ఇచ్చారు. కానీ తెలంగాణ వచ్చాక యువతకు ఉద్యోగాలు ఎందుకివ్వలేదు. పదేండ్లలో విద్యాశాఖను పట్టించుకోలేదు. దశాబ్దకాలం ఉపాధ్యాయ నియామకాలను చేపట్టంపై శ్రద్ధ చూపలేదు. 2017లో ఉపాధ్యాయ పోస్టుల భర్తీ కోసం నోటిఫికేషన్ ఇచ్చి 2019లో నియామకాల ప్రక్రియ ప్రారంభించారు. మేం అధికారంలోకి వచ్చిన పది నెలల్లోనే 11 వేల మంది ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి నియామకాలు చేపట్టి ప్రక్రియను పూర్తి చేశాం. 65 రోజుల్లోనే ఉపాధ్యాయ అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేశాం.'అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. 'కొలువుల పండుగ-2024 పేరుతో 11,062 పోస్టులకు ఉపాధ్యాయ అభ్యర్థులకు నియామక పత్రాల అందజేత' కార్యక్రమాన్ని బుధవారం హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో విద్యాశాఖ నిర్వహించింది. రాష్ట్రంలో 11,062 ఉపాధ్యాయ పోస్టుల భర్తీ కోసం మెగా డీఎస్సీ నోటిఫికేషన్‌ను ఫిబ్రవరి 29న రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసింది. రాష్ట్రవ్యాప్తంగా 11,062 పోస్టులకు 10,006 మంది ఉపాధ్యాయ అభ్యర్థులు ఎంపికయ్యారు. కొంత మంది అభ్యర్థులకు సీఎం రేవంత్‌రెడ్డి నియామక పత్రాలను అందజేశారు. మిగిలిన వారికి జిల్లాల వారీగా డీఈవోలు, ఇతర ఉన్నతాధికారులు ఇచ్చారు. కోర్టు కేసులు, ఇతర కారణాల వల్ల 1,056 ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయలేదు.'2023 అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా మార్పు కావాలి, కాంగ్రెస్ రావాలి అని పిలుపునిచ్చాం. ఇందిరమ్మ రాజ్యం తేవాలని చెప్పాం. మీకు ఉద్యోగాలు రావాలంటే, కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు, కవిత ఉద్యోగాలు ఊడాలి. అప్పుడే మీకు కొలువులొస్తాయి. కాంగ్రెస్ రావాలని మీరు భుజాల మీద వేసుకుని మా కార్యకర్తల కంటే ఎక్కువ బాధ్యత తీసుకున్నారు. మీ వల్ల మాకు కొలువులు వచ్చాయి. ఇచ్చిన మాట ప్రకారం మీకు కొలువుల ఇవ్వాల్సిన బాధ్యత మాపై ఉన్నది. అందులో భాగంగానే 90 రోజుల్లో 30 వేల కొలువులిచ్చాం. తెలంగాణ భవిష్యత్ తరాలు మీరే. తెలంగాణ వారధులు, భవిష్యత్ నిర్మాతలు మీరే. సర్కారు బడుల్లో చదివే పిల్లల భవిష్యత్తును గొప్పగా తీర్చిదిద్దాలి. తెలంగాణ పునర్నిర్మాణంలో ప్రభుత్వ పాఠశాలల ఎంతో కీలకం.'అని రేవంత్‌రెడ్డి చెప్పారు.

మిగతా 6లో

ట్రాక్టర్‌ను ఢీకొట్టిన ఆర్టీసీ బస్సు

ఇద్దరికి తీవ్ర గాయాలు, 10 మందికి స్వల్ప గాయాలు క్షతగాత్రులకు ఎంజీఎంలో చికిత్స

4

2028 వరకూ ఉచిత బియ్యం

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్

పండగల సీజన్‌లో నరేంద్రమోడీ ప్రభుత్వం శుభవార్త చెప్పింది. 2028 డిసెంబర్ వరకు ఉచిత బియ్యం పంపిణీ పథకాలకు కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. దేశ వ్యాప్తంగా ఆహార భద్రతలో భాగంగా ఉచితంగా బియ్యం/ఆహార ధాన్యాలను అందించేందుకు ఉద్దేశించిన పీఎం కల్యాణ్ అన్నయోజన (పీఎంఏకేఎవై)ను మరో నాలుగేళ్లు పొడిగిస్తున్నామని , ఇందు వల్ల ప్రభుత్వానికి రూ.17,052 కోట్ల ఖర్చు అవుతుందని తెలియజేసింది. ఈ మొత్తం కేంద్రమే భరిస్తుందని కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ బుధవారం నాడు మీడియాకు వెల్లడించారు. ఫోర్టిఫైడ్ రైస్ నాణ్యతను పరీక్షించేందుకు 27 ఎన్ఏబీఎల్ ల్యాబ్స్‌ను వినియోగిస్తామని , విలమిన్ మినరల్ ప్రీమిక్స్ బ్లెండింగ్ కోసం 11 ఎన్ఏబీఎల్ ల్యాబ్‌లు అందుబాటు లోకి తెస్తామని చెప్పారు. ఇందుకు అవసరమైన సప్లై చైన్ డెవలప్‌మెంట్

మిగతా 6లో

వ్యాపార దిగ్గజం

రతన్ టాటా ఇక లేరు

86 ఏండ్ల వయసులో ముంబయిలో కన్నుమూత

ముంబయి:

దిగ్గజ పారిశ్రామికవేత్త, టాటా గ్రూప్స్ గౌరవ చైర్మన్ రతన్ టాటా (86) కన్నుమూశారు. ముంబయిలోని బ్రీచ్ క్యాండి ఆస్పత్రిలో చికిత్స పొందుతూ బుధవారం రాత్రి తుదిశ్వాస విడిచారు. రతన్ టాటా మరణ వార్తను టాటాసన్స్ చైర్మన్ ఎన్.చంద్రశేఖరన్ ధ్రువీకరించారు. 1937 డిసెంబర్ 28న నావల్ టాటా- సోనీ టాటా దంపతులకు రతన్ టాటా జన్మించారు. 1990 నుంచి 2012 వరకు టాటా గ్రూప్‌నకు చైర్మన్‌గా ఉన్నారు. అక్టోబర్ 2016 నుంచి ఫిబ్రవరి 2017 వరకు తాత్కాలిక చైర్మన్ వ్యవహరించారు. రతన్ టాటా స్యూయార్స్ కార్నల్ యూనివర్సిటీ నుంచి బీ-ఆర్స్ డిగ్రీ పొందారు. 2000లో రతన్ టాటా భారత మూడో అత్యున్నత పౌర పురస్కారమైన పద్మభూషణ్, 2008లో రెండో అత్యున్న పౌర పురస్కారమైన పద్మవిభూషణ్ అందుకున్నారు. రతన్ టాటా మృతి పట్ల ప్రధానిమోడీ సంతాపం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఎక్స్‌లో పోస్టు పెట్టారు. "రతన్ టాటా దూరదృష్టి ఉన్న వ్యాపారవేత్త. దయగల అసాధారణ వ్యక్తి. భారతదేశంలోని ప్రతిష్ఠాత్మక వ్యాపార సంస్థలకు స్థిరమైన నాయకత్వాన్ని అందించారు. ఎంతోమందికి ఆయన ఆప్తుడయ్యారు"అని పేర్కొన్నారు. మెరుగైన సమాజం కోసం ఆయన తనవంతు కృషి చేశారని కొనియాడారు. విజన్ కలిగిన వ్యాపార దిగ్గజం రతన్ టాటా అని, ఆయన లేని లోటు తీరనదని రాహుల్ పేర్కొన్నారు. టాటా కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. రతన్ టాటా పదవులకు వన్నెతెస్తారని, ఎన్నో సేవాకార్యక్రమాలకు చేయూతనిస్తారని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. టాటా మరణం దిగ్భ్రాంతి కి గురిచేసిందని, వారి కుటుంబసభ్యులకు సంతాపం తెలిపారు.

ఏం కొనేటట్టులేదు..

ఏం తినేటట్టులేదు

- ఇంకెక్కడి పండుగలురా!బాబోయ్?
- పండుగ చేసుకోవడం పక్కనపెట్టి
- పెరిగిన ధరలతో ఏం తిని బ్రతకాలి?
- దసరా, దీపావళి పండుగలకు నిత్యావసరాల ధరలు షాక్!
- వంటనూనెలు కూరగాయల ధరలైతే సరే సరి!

6

టైమ్స్ ఆఫ్ వార్త-తెలంగాణ బ్యూరో ఛీఫ్:

దసరా పండుగ వేళ సామాన్య, మధ్య తరగతి ప్రజలలో పండుగ వాతావరణం కనిపించని నేపథ్యం. దసరా పండుగ సందర్భంగా నిత్యవసర వస్తువుల ధరలు, నూనెల ధరలు తగ్గుతాయని భావిస్తే నిత్యవసర వస్తువుల ధరలు, నూనెల ధరలు అందుకు భిన్నంగా ఆకాశాన్ని తాకడం ప్రతి ఒక్కరికీ షాక్ కు గురిచేస్తుంది. ఇప్పటికే కూరగాయల ధరలు విపరీతంగా పెరిగి కూరగాయలు కొనుగోలు చేయాలంటేనే ప్రజలు ఇబ్బంది పడుతున్నారు.

బాగా పెరిగిన నిత్యావసరాలు, వంట నూనెలు

ఇక ఈ సమయంలో పండుగ వేళ నిత్యవసర వస్తువుల ధరలు, నూనెల ధరలతో పండుగ పూట ఎటువంటి పిండివంటలు చేసుకునే పరిస్థితి లేదని సామాన్య ప్రజలు అంటున్నారు. దసరా, దీపావళి వంటి పెద్ద పండుగల సమయంలో వంట నూనెల ధరలు భారీగా పెరిగాయి. దిగుమతులపై కేంద్ర ప్రభుత్వం సుంకం పెంచడంతో వంటనూనెల ధరలు భగ్గుమంటున్నాయి అని తెలుస్తుంది పశ్చిమాసియాలో యుద్ధ ప్రభావం కూడా వంట నూనెలపై పడుతుంది.

మిగతా 6లో

టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

2

గురువారం 10 అక్టోబర్ 2024

భక్తిశ్రద్ధలతో దుర్గామాత శరన్నవరాత్రులు

టైమ్స్ ఆఫ్ వార్త - జాజిరెడ్డిగూడెం

జాజిరెడ్డిగూడెం మండలం రామన్నగూడెం గ్రామంలో శ్రీ చత్రపతి శివాజీ యూత్ ఆసోసియేషన్ ఆధ్వర్యంలో దుర్గామాత శరన్న వరాత్రులు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. దుర్గామాత బుధవారం సరస్వతి దేవీగా దర్శనమిచ్చారు. అమ్మవారిని దర్శించి కుంకుమార్చన, ప్రత్యేక పూజలు చేసి భక్తులు తరించిపోయారు ఈ సందర్భంగా తంగేళ్ల లత నిరంజన్ దంపతులు భవాని స్వాములకి భిక్ష, భక్తులకి అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల పరిధిలోని వివిధ గ్రామాల స్వాములు అందరూ హాజరు కావడం జరిగింది.

డంపింగ్ యార్డ్ వద్ద చెత్త డిస్పోజల్‌కు ప్రణాళికలు రూపొందించాలి

మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - ఖమ్మం

డంపింగ్ యార్డ్ వద్ద చెత్త డిస్పోజల్ కు ప్రణాళికలు రూపొందించాలని రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌరసంబంధాల, గృహ నిర్మాణ శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బుధవారం మంత్రి ఖమ్మం నగరపాలక సంస్థ పరిధిలో పర్యటించి ఒకటవ డివిజన్ టి.ఎస్.జి.ఓస్. కాలనీలో టి.యు.ఎఫ్.ఐ.డి.సి. నిధులు ఒక కోటి 15 లక్షల రూపాయలతో చేపట్టిన డంపింగ్ యార్డు అప్రోచ్, ఇంటర్నల్ సిసి రోడ్డు నిర్మాణ పనులకు ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, ఖమ్మం నగరపాలక సంస్థ కమిషనర్ అభిషేక్ అగస్త్య, ఇంగేషన్ అభివృద్ధి సంస్థ చైర్మన్ మువ్వ విజయ్ బాబు లతో కలిసి శంకుస్థాపన చేశారు. డంపింగ్ యార్డ్ నిర్వహణ ప్రణాళికలు, తడి, పొడి చెత్త వేరేరుగా సేకరించేందుకు ప్రణాళికలు, సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ ప్లాంట్ ఏర్పాటు సంబంధిత అంశాల వివరాలను మంత్రి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అధికారులతో మాట్లాడుతూ డంపింగ్ యార్డ్ వద్ద ఒకే చోట పెద్ద ఎత్తున చెత్త దంప్ చేయడం వల్ల ఇబ్బందులు వచ్చే అవకాశం ఉందని, చెత్తను ఎప్పటికప్పుడు డిస్పోజ్ చేయాలని అన్నారు. తడి చెత్త, పొడి చెత్త వేరువేరు సేకరణపై మున్సిపల్ సిబ్బందికి శిక్షణ అందించాలని, ప్రజలలో కూడా అవగాహన కల్పించాలని అన్నారు. డంపింగ్ యార్డ్ వద్ద వేసిన చెత్త డిస్పోజ్ ప్రణాళిక తప్పనిసరిగా ఉండాలని లేని పక్షంలో స్థానిక ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఉంటాయని అన్నారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ప్రణాళికలు రూపొందించి అమలు చేయాలని అన్నారు. డబుల్ బెడ్ రూం ఇండ్లకు కూడా రోడ్డు సౌకర్యం ఉండేలా ప్రతిపాదనలు సమర్పించాలని అన్నారు. ఒకటవ డివిజన్ లో డంపింగ్ యార్డ్ అప్రోచ్ రోడ్, అంతర్గత రోడ్లకు ప్రభుత్వం కోటి 15 లక్షల రూపాయలు మంజూరు చేసిందని, ఈ నిధులను సద్వినియోగం చేసుకుంటూ నాణ్యతతో కూడిన రోడ్లు, అగ్రిమెంట్ సమయంలోగా వేయాలని మంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో ఒకటవ డివిజన్ కార్పొరేటర్ తేజావత్ హుస్సేన్, ఖమ్మం అర్బన్ తహశీల్దార్ సైదా. స్వామి, తదితరులు పాల్గొన్నారు.

ప్రేమ, స్నేహం ఈరెండు జీవితంలో ముఖ్యం

- కల్మషం లేని స్నేహం కోసం ఎల్లప్పుడు నా గుండెల్లో మీరందరూ
- మనందరి జ్ఞాపకాన్నిచ్చే ఫోటో ఫ్రేమ్ పంచే అవకాశం నాకిచ్చినందుకు ధన్యుడను చిలువేరు సమ్మయ్య గౌడ్

టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి

మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండల కేంద్రం లోని ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి 1997-98 బ్యాచ్ కు వారి బాల్య మిత్రులు చిలువేరు సమ్మయ్య గౌడ్ క్వాస్టేట్స్ అందరూ కలిసి దిగిన ఫోటోను అధ్వర్యములు శాగంటి రాములు, ప్రధాన కార్యదర్శి వెంకట్ కన్నా, కోశాధికారి గొట్టం లక్ష్మణ్ సభ్యుల సమక్షంలో 131 మంది బాల్య మిత్రులకు అందజేశారు. ఈ సందర్భంగా సమ్మిగౌడ్ మాట్లాడుతూ అమ్మ ప్రేమ, స్నేహం తా రెండే జీవితంలో ముఖ్యం అని అన్నారు. తరాలు మారినా రెరెగిపోని అందమైన స్నేహం, దూరం పెరిగినా, దేశం దాటినా మరిచిపోలేని మధుర జ్ఞాపకం స్నేహం,సారువ్య భావాలు గల వ్యక్తుల మధ్య చిగురించే కుసుమం స్నేహం, కాలాలు మారినా, కష్టాలు చీకట్లో నీడ లా తోడు గా నిలిచేది స్నేహం,జీవిత చరమాంకం వరకు మనకు అమృత బిల్లులు పంచి గొప్పు బంధం స్నేహం అని గుర్తు చేశారు. ఇలాంటి బాల్య స్నేహం మీతో గడిపిన మధుర క్షణాలు జీవిత సుకృతం మన పదవ తరగతి క్లాస్మెట్లు అందరం కలిసి మన బాల్య జ్ఞాపకాలను పంచుకున్న తీరు అమోఘం, అనిర్వచనీయం మన ఉపాధ్యాయులను గౌరవించుకున్న సత్కరించుకున్న తీరు వారి జీవితంలో తృప్తినిచ్చే మధుర క్షణం. మనమందరం కలివిడిగా గడిపిన రోజు నా జీవితంలో మర్వని రోజు.ఈ రోజు ఉన్నవారు.. మరు క్షణానికి ఏమైతాయో ఏమో అలాంటి తరుణంలో మన మదరం కల్సి దిగిన ఫోటో ఒక అందమైన జ్ఞాపిక .ఆ మరవని రోజు క్షణం ఎల్లప్పుడూ మన వెంటే ఉండాలని మన జ్ఞాపకాన్ని బందించిందే ఈ ఫోటో మనందరి ఇండ్లలో ఆ జ్ఞాపిక పదిలం. ఆ జ్ఞాపికను బహుకరణగా 131 మంది మన మిత్రులందరికీ పంచే అవకాశం నాకిచ్చినందుకు నాకు పూర్వ జన్మ సుకృతం గా భావిస్తున్నాను. ఈ కార్యక్రమంలో అధ్వక్షులు శాగంటి. రాములు, ప్రధాన కార్యదర్శి వెంకట్ కన్నా,కోశాధికారి,గొట్టం లక్ష్మణ్,నభ్యులు గొట్టం సుభాష్, గొట్టం సతీష్, బుల్లోడు చందర్, పులిగిల్ల కిరణ్, కొండబోయిన అశోక్, యాకూబ్ పాషా, బాలాజీ, మేనక, కవిత, శారద, సునీత, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

విందులకు బదులు బహుమతులను ఇవ్వండి

సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) డిమాండ్

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:

సింగరేణి నిధులతో సింగరేణి కార్మికులకు యాజమాన్యం ఇవ్వాలనుకుంటున్న విందులను వ్యతిరేకిస్తున్నామని, దానికి బదులుగా యాజమాన్యం ప్రతి కార్మికుడికి బహుమతులు ఇవ్వాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) బ్రాంచ్ అధ్వక్షుడు ఎన్ వెంకటస్వామి ఏరియా కార్యదర్శి అల్లి రాజేందర్‌లు బుధవారం ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ సింగరేణి వ్యాప్తంగా కార్మికులకు, వారి కుటుంబ సభ్యులకు స్థానిక నాయకులు, సింగరేణి యాజమాన్యం విందులను ఏర్పాటు చేయాలని అనుకుంటున్నదని, దీనిని సిఐటియూ వూర్తిగా వ్యతిరేకిస్తున్నామని, ఇది పూర్తిగా రాజకీయ జోక్యంతో కూడుకున్నదని తెలిపారు. దీనిపై రాజకీయ జోక్యం వద్దంటున్న గుర్తించ సంఘం స్పందించాలని డిమాండ్ చేశారు . గతంలో ఉత్పత్తి సాధన కొరకు యాజమాన్యం ప్రోత్సాహక బహుమతులు డిసెంబర్ నుండి మార్చి వరకు కొనసాగించేదని, రానురాను ఆ ఆనవాయితీ పోగొట్టిందని ఆరోపించారు. ఇప్పటికైనా పూర్తిస్థాయి ఉత్పత్తి సాధించినందున యాజమాన్యం బహుమతులను, స్నీట్ బాక్స్ లను ఇవ్వాలని డిమాండ్ చేశారు. సింగరేణి సామ్యూత్ రాష్ట్ర ప్రభుత్వం స్థానిక నాయకులతో ప్రభుత్వం తరపున జోక్యం చేసుకోవాలని చూస్తున్నదని, రాష్ట్ర ప్రభుత్వం సింగరేణికి రావాల్సిన బకాయిలను చెల్లించి, అప్పుడు సింగరేణి కార్మికులకు విందు ఏర్పాటు చేయాలని, ఆ విందులో స్థానిక శాస నసభ్యులు, మంత్రులు, ముఖ్యమంత్రి సైతం సహపంక్తి భోజనానికు రావచ్చు, అప్పుడు కార్మిక వర్గం మన స్ఫూర్తిగా వారిని ఆహ్వానిస్తుందని తెలిపారు. ఇప్పటికే లాభాలు బోనస్ చెల్లించడానికి సింగరేణి యాజమాన్యంపై భారం పడిందని, ఇప్పటికైనా యాజమాన్యం ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకొచ్చి, బకాయిలు మనూలు చేయాలని, అప్పుడే సింగరేణి ఆర్థిక మనుగడ ఉంటుందని, లేనట్లయితే ఇలాంటి విందుల వంటి తప్పుడు నిర్ణయాలతో తెలంగాణకే వెన్నుముక, కొంగు బంగారమైన సింగరేణి మనుగడే ప్రశ్నార్థకం అవుతుం దని యాజమాన్యం గ్రహించాలని సూచించారు.

మండపంలో అక్షరాభ్యాసం అన్నదానం విజయవంతం

- పుస్తకాలు, పెన్నులు చిన్నారులకు పంపిణీ
- అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన భక్తులు

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

జిల్లాలోని రామకృష్ణాపూర్ పట్టణంలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలో భాగంగా 13వ వార్డు రామాలయం జై విజయ దుర్గ భవాని మండపంలో బుధవారం ఏడవ రోజు జ్ఞాన సరస్వతి అవతారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. అర్చకులు మహాదేవ శర్మ మంత్ర చప్పరణతో మండపంలో మహిళలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని దుర్గాదేవి అమ్మవారికి దొంతమల్ల లావణ్య శ్యామ్ దంపతులు ప్రత్యేక పూజలు భక్తిశ్రద్ధలతో చేశారు. అలాగే పిల్లలకు అక్షరాభ్యాసం కార్యక్రమాన్ని కూడా నిర్వహించారు. ఆ దంపతులు పుస్తకాలు,పెన్నులు,పెన్సిళ్లు చిన్నారులకు పంపిణీ చేశారు. అనంతరం అమ్మవారి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభంతో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. కాలనీలోని మహిళలు, యువతులు తీరోక్క పువ్వులతో బతుకమ్మను పేర్చి గౌరమ్మకు పూజలు చేశారు. సహిళలందరూ అనందోత్సవాల మధ్య బతుకమ్మ చేతపట్టి డీజే బతుకమ్మ పాటలతో కాలనీలో మహిళలందరూ నృత్యాలతో సందడి వాతావరణం లో ఆడి పాడారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు లేళ్ల అశోక్, దొంతమల్ల రమేష్, శ్యామ్ కుమార్,వనపర్తి ప్రవీణ్, పొన్న సాయికుమార్, కోలా లక్ష్మి, చేల్పుల పోచమ్మ, దొంతమల్ల ఉపారాణి, వనపర్తి ప్రశాంతి, ఈరవేణి సృరూప, పిల్లి లావణ్య తదితరులు పాల్గొన్నారు.

బండి సంజయ్ కుమార్‌ను కలిసిన బీజేపీ నాయకులు

మంత్రి బండి సంజయ్‌ను కలిసిన శంకరపల్లి మండల బిజెపి ఉపాధ్యక్షుడు బండమీది వెంకటయ్య

టైమ్స్ ఆఫ్ వార్త, శంకరపల్లి

హర్యానా రాష్ట్రంలో ముచ్చటగా మూడోసారి అధికారంలోకి వచ్చిన సందర్భంగా కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి, హనుమాన్ దీక్ష చేపట్టిన బండి సంజయ్ కుమార్‌ని శంకరపల్లి మండల బిజెపి ఉపాధ్యక్షుడు బండమీది వెంకటయ్య కలిసి ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఎగ్జిట్ పోల్స్ అంచనాలను తలకిందులు చేస్తూ మూడవసారి అధికారాన్ని చేపట్టినందుకు అనందం వ్యక్తం చేశారు. మూడవసారి అధికారాన్ని చేపట్టిన బదవ రాష్ట్రంగా హర్యానా గుర్తింపు పొందినందని పేర్కొన్నారు. మధ్యప్రదేశ్, గుజరాత్, చతిస్గడ్, గోవా సరసన హర్యానా చేరిందని కొనియాడారు. రాబోయే రోజులలో దేశవ్యాప్తంగా బిజెపి అధికారాన్ని, అన్ని రాష్ట్రాలలో చేపడుతుందని పేర్కొన్నారు. దేశ అభివృద్ధి తమ ధ్యేయం అని ముందుకు నడిపించేది బిజెపి పార్టీ అని తెలిపారు. అదేవిధంగా జమ్మూ కాశ్మీర్‌లో బిజెపి చాలా పుంజుకున్నదని తెలిపారు. భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దేశాన్ని ఎంతో అభివృద్ధి చేస్తున్నాడని తెలిపారు. ప్రపంచ దేశాలకు భారతదేశం ఒక దిక్సూచిగా కొనసాగుతుందని తెలిపారు. భారత ప్రధాని నరేంద్ర మోదీ అధ్వర్యంలో బక్కరాజ్యసమితిలో భారతదేశం ఒక శాశ్వత సభ్య దేశంగా చేరడం శుభసూచికమని తెలిపారు. ఈ కార్యక్రమంలో బండమీది వెంకటయ్య, టిఎస్టీడీఎస్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసి బస్సు ,ఆటో ఢీ..ఇద్దరు దుర్మరణం

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జులూరుపాడు మండలం కొమ్ముగూడెం గ్రామ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు భవాని మాలధారులు దుర్మరణం పాలైన సంఘటన బుధవారం మధ్యాహ్నం చోటు చేసుకుంది. వివరాలలోకి వెళితే.. స్థానికుల కథనం ప్రకారం మణుగూరు డిపోకు చెందిన సూపర్ లగ్జరీ ఆర్డిని బస్సు హైదరాబాద్ నుండి మణుగూరు వెళ్తుండగా, కొత్తగూడెం నుండి ఖమ్మం వైపు వెళ్తున్న ఆటోను ఎదురెదురుగా ఢీకొట్టడంతో ఆటోలో ప్రయాణిస్తున్న ఇద్దరు భవాని మాలధారులు అక్కడికక్కడే దుర్మరణం పాలయ్యారు. ఈ ప్రమాదంలో ఆటో పూర్తిగా ధ్వంసమైంది. మృతి చెందిన వారిది పాల్వంచ మండలం జగన్నాధపురంకి చెందిన బానోత్ సంతోష్, గూగులోత్ మహేశ్‌గా గుర్తించారు. సంఘటనా స్థలానికి చేరుకున్న జులూరుపాడు సర్కిల్ సిఐ ఇంద్రసేనారెడ్డి, ఎస్సై రాజా ప్రతాప్ ఘటనకు గల కారణాలను సేకరించి, మృతదేహాలను కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

టిజీఈ జేఏసీ వైస్ చైర్మన్ దేవరకొండ సైదులుకు వినతి పత్రం

టైమ్స్ ఆఫ్ వార్త ఖమ్మం

టెట్ అర్హత అంశంపై కోర్టులో కేసు ఉన్న కారణంగా డీఎస్సీ 2024 ప్రత్యేక విద్య విభాగంలో సెలెక్ట్ అయిన ఉద్యోగార్థుల ధ్రువపత్రాల పరిశీలన నియామక ప్రక్రియను ప్రభుత్వం నిలిపివేసింది. ఆందోళనలో ఉన్న ప్రత్యేక విద్య ఉద్యోగార్థులు సత్వరమే తమ నియామక ప్రక్రియను ప్రారంభించి, అందరితో పాటే తమకు కూడా ఉద్యోగ నియామకం కల్పించేందుకు కృషి చేయాలని బుధవారం ఎస్.టి.ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, టీజీఈ జేఏసీ వైస్ చైర్మన్ దేవరకొండ సైదులను కలిసి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా దేవరకొండ సైదులు మాట్లాడుతూ ఇణ్ణీ విషయాన్ని ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకెళ్ళి సత్వరమే నియామక ప్రక్రియ ప్రారంభించేందుకు తన పంతు కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో ఎస్.టి.ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మన్నూర్, జిల్లా బాధ్యులు సుధాకర్ రెడ్డి, పోతగాని వెంకన్న, డిఎస్సి 2024 ప్రత్యేక విద్య ఉద్యోగార్థులు పవన్, వీరబాబు, కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజల తీర్పును స్వాగతిస్తున్నాం

బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి చందూరి హన్మాండ్లు

హర్యానాలో కాంగ్రెస్ పార్టీ కొంప ముంచిన 7గ్యారెంటీలు!

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

కర్ణాటకలో 5 గ్యారెంటీలు, తెలంగాణలో 6, హిమాచల్ ప్రదేశ్‌లో 10 గ్యారెంటీలు అని ఆశ పెట్టి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీకి హర్యానాలో ఎదురుదెబ్బ తగిలింది. తెలంగాణ 6, కర్ణాటక తరహాలో 7, హిమాచల్ ప్రదేశ్ 10గ్యారెంటీలు ప్రకటించింది. తెలంగాణ, కర్ణాటకలో, హిమాచల్ ప్రదేశ్ గ్యారెంటీలు అమలు చేయడంలో పూర్తిగా విఫలం కావడంతో హర్యానా ప్రజలు కాంగ్రెస్ పార్టీని నమ్మలేదు. 10 ఏండ్లు పాలించిన బీజేపీకే తిరిగి ప్రజలు పట్టం కట్టారు. ఉచితం అనే పదాన్ని తుడ్చి తన్నిన హర్యానా ప్రజలకు ధన్యవాదములు జమ్మూ కాశ్మీర్ లో ప్రజలు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నాం జమ్మూ కాశ్మీర్లో బిజెపి 43 స్థానాలలో పోటీ చేసి 29 స్థానాలలో విజయం సాధించింది కానీ కాంగ్రెస్ పార్టీ 6 స్థానాలలో విజయం సాధించింది ఇప్పటికైనా దేశ ప్రజలు కాంగ్రెస్ పార్టీ మోసపూరిత హామీలను నమ్మడం లేదని స్పష్టపడుతుంది హర్యానా జమ్మూకాశ్మీర్ ప్రజలు నరేంద్ర మోదీ నాయకత్వాన్ని మద్దతిచ్చినందుకు కృతజ్ఞతలు తెలియజేసిన కామారెడ్డి జిల్లా బిజెపి అధికార ప్రతినిధి చందూరి హనుమాన్ యాదవ్.

ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే కృష్ణా రావు, కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

దేవి నవరాత్రులు సందర్భంగా కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణా రావు, కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ బోయినపల్లి డివిజన్ లోని పలు అమ్మవారి దేవాలయాలను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

కోశాధికారిగా గమరపేట శ్రీనివాస్ గెలుపు



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ పట్టణ అభివృద్ధి కమిటీ మహేశ్వర్ట్ట ట్రస్ట్ ఎన్నికల ప్రక్రియలో భాగంగా బుధవారం ఎన్నికలల్లో ట్రస్ట్ అధ్వక్షులుగా గంగాధర్ రావు పట్వారీ కోశాధికారిగా శ్రీనివాస్ లు ఎన్నికైనారు. మహేశ్వర్ట్ట కల్యాణ మండపంలో ప్రస్తుతం ఎన్నికలు నిర్వహించారు. ఎన్నికల్లో మహేశ్వర్ట్ట ట్రస్ట్ కోశాధికారిగా గమరపేట శ్రీనివాస్ 8 ఓట్లతో గెలుపొంది నట్లు ఎన్నికల అధికారులు తెలిపారు.

శ్రీ కోట దుర్గమ్మ ఆలయానికి రథాన్ని విరాళంగా అందజేసిన బాసం కాశీనాథ్ కుటుంబ సభ్యులు..

టైమ్స్ ఆఫ్ వార్త బాన్సువాడ:

బాన్సువాడ రెవెన్యూ డివిజన్ కేంద్రంలోని కోట గల్లి ప్రాంతంలో కొలువుదీరిన శ్రీ కోట దుర్గ మాలయానికి లక్ష రూపాయల విలువ చేసే రథాన్ని బాసం వెంకటలక్ష్మి -కాశీనాథ్, పాసం అనురాధ- సంతోష్ ,చిల్లి .శ్వేత, నందు, కుటుంబ సభ్యులు వారి కుటుంబ పెద్దల జ్ఞాపకార్థం విరాళం అందజేయడం జరిగింది. బుధవారం గాయత్రి ఆశ్రమం (శ్రీశ్రీశ్రీ సదర్శన దండి కాశి స్వామీజీ కరకమలచే ఆలయ కమిటీ ప్రతినిధులకు అంద జేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీ కోట దుర్గమ్మ ఆలయం గౌరవ అధ్వక్షుడు పత్రి శ్రీకాంత్ స్వామి, కార్యనిర్వాహక కమిటీ అధ్వక్షుడు ఉప్పరి లింగం స్వామి ఆలయ కమిటీ ప్రతినిధులు, శ్రీ భవానీ దీక్ష మాలా ధరించిన స్వాములు, కాలనీవాసులు, అమ్మవారి భక్తులు, తదితరులు, పాల్గొన్నారు.

ఏసీ హాలును ప్రారంభించిన వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల.

టైమ్స్ ఆఫ్ వార్త ఖమ్మం

కమ్మ మహాజన సంఘం ప్రాంగణంలోని సర్వ్ భారతి కళ్యాణ మండపంలో భోజనశాలలో రూ.27 లక్షలతో ఏర్పాటు చేసిన ఏ.సి హాలును ప్రారంభించిన వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్వక్షుడు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, రాష్ట్ర గిడ్డంగుల శాఖ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ, మరియు పాల్గొన్న ముఖ్య నాయకులు.

టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
3
గురువారం 10 అక్టోబర్ 2024

జాన్కంపేట్‌లో బీజేపీ సభ్యత్వ నమోదు ప్రారంభం..

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

బీజేపీ సభ్యత్వ నమోదు లక్ష్యాన్ని ప్రతి ఒక్కరూ విజయవంతం చేయాలనిబీజేపీ ఓబీసీ మోర్చారాష్ట్ర ప్రధాన కార్యదర్శి నందనం దివాకర్ అన్నారు. బుధవారం బీజేపీ నాయకులు ఎడపల్లి మండలంలోని జాన్కంపేట్ గ్రామంలో బీజేపీ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు.తన సందర్భంగా బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నందనం దివాకర్ మాట్లాడుతూ... రాష్ట్రంలో సభ్యత్వ నమోదు ప్రక్రియపై బీజేపీ జాతీయ నాయకత్వం ప్రత్యేక దృష్టి సారించిందని రాష్ట్రంలో 50లక్షల సభ్యత్వం చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. సభ్యత్వ నమోదులో మండలాన్ని మొదటి స్థానంలో నిలిపేలా ఆయన కృషి చేస్తామన్నారు.ప్రతీ గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ బిజెపి నమోదు సభ్యత్వ కార్యక్రమానికి ప్రతి ఒక్క కార్యకర్త తూచుకక్షుల కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షులు యమద్రి భాస్కర్, ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రప్ప సుదర్శన్,శైలేష్ దేశముఖ్, చిలుక ప్రవీణ్ కుమార్, సురేష్, పిట్లరాము,గుడాల అజయ్,తదితరులు పాల్గొన్నారు.

కబడ్డీ క్రీడా పోటీల విజేతలకు బహుమతులు అందజేత

టైమ్స్ ఆఫ్ వార్త - జాజిరెడ్డిగూడెం

జడ్.పి.హెచ్.ఎస్ జాజిరెడ్డిగూడెం పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో ఉమ్మడి జాజిరెడ్డిగూడెం మండల స్థాయి కబడ్డీ క్రీడాపోటీలు బుధవారం ముగిశాయి.ఈ సందర్భంగా పోటీలలో గెలుపొందిన జట్లకు బహుమతులు, మెమెంటోలు అర్వపల్లి ఎస్సై బాలకృష్ణ అందజేశారు. ఈ సందర్భంగా మొదటి బహుమతి జాజిరెడ్డిగూడెం జట్టు, రెండవ బహుమతి లోయపల్లి జట్టు, మూడవ బహుమతి పర్వాయపల్లి జట్టు, నాలుగవ బహుమతి జాజిరెడ్డిగూడెం టీమ్ గెలుచుకున్నాయి. అనంతరం కబడ్డీ పోటీలను విజయవంతం చేసిన పీతలేలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు బింగి కృష్ణమూర్తి, ఎల్లంల కోమురెల్లి, సుతారపు అనిల్,గొల్లలోయిన అక్కులు, నర్సింగ శ్రీనివాస్, కుంభం సత్తయ్య, బోయపల్లి చిరయ్య, మేకల సత్య నారాయణ, (శ్రీశైలం, మామిడి నాగరాజు, ఉప్పు సోమయ్య, సోమలింగం, బన్నీ, రాజకుమార్, గజేష్, నరేష్, నవీన్, లోకేష్, సాయి, వినయ్, మల్లేష్, పీతలేలు, గ్రామ ప్రజలు,యువత పాల్గొన్నారు.

రుణాల పంపిణీలో లక్ష్య సాధనకు కృషి చేయాలి

జిల్లా స్థాయి బ్యాంకర్ల సమావేశంలో అదనపు కలెక్టర్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్

ఆయా రంగాలకు రుణాల పంపిణీలో నిర్ణీత లక్ష్యాలను పూర్తి స్థాయిలో సాధించేందుకు బ్యాంకర్లు కృషి చేయాలని అదనపు కలెక్టర్ అంకిత్ సూచించారు. ప్రత్యేకించి పంట రుణాల పంపిణీకి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని హితవు పలికారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో బుధవారం జిల్లా స్థాయి బ్యాంకర్ల సంప్రదింపుల కమిటీ మొదటి త్రైమాసిక సమావేశం జరిగింది. 2024-25 ఖరీఫ్ సీజన్ కు సంబంధించి కేటాయించిన లక్ష్యాలు, సాధించిన ప్రగతి గురించి బ్యాంకుల వారీగా అదనపు కలెక్టర్ సమీక్షించారు. రూ.2,640 కోట్లు పంట రుణాలుగా అందించాలని లక్ష్యం కాగా, రూ.1011.95 కోట్లు పంపిణీ చేసి 38.33 శాతం లక్ష్యాన్ని సాధించడం జరిగింది, గడువు పూర్తయ్యేలోపు రైతులకు విరివిగా ఆర్థిక చేయూతను అందించి పూర్తి స్థాయిలో పంట రుణాల లక్ష్యాన్ని సాధించేందుకు బ్యాంకర్లు అందరూ చొరవ చూపాలన్నారు. రబీలో రూ.1762.74 కోట్ల రుణ పంపిణీ లక్ష్యాన్ని అధిగమించాలని అన్నారు. గత 2023-24 ఆర్థిక సంవత్సరంలో ఖరీఫ్ సీజన్ లో రూ.2437 కోట్ల రుణాలకు గాను రూ.1801.72 కోట్లు పంపిణీ చేసి 73.94 లక్ష్యాన్ని సాధించారని, రబీ సీజన్లో రూ.1625.20

కోట్లకు గాను రూ.1545.65 కోట్లు పంపిణీ చేసి 95.11 శాతం లక్ష్య సాధన జరిగిందని తెలిపారు. ఆయా రంగాల్లో పలు బ్యాంకులు లక్ష్యానికి అనుగుణంగా రుణాలు అందిస్తుండగా, మరికొన్ని బ్యాంకులు వెనుకంజలో ఉండిపోతున్నాయన్నారు. క్రమం తప్పకుండా సమీక్ష జరుపుతూ, శత శాతం లక్ష్యాల సాధనకు కృషి చేయాలని సూచించారు. ప్రభుత్వం వర్గీయ జీసన రుణమాఫీ ద్వారా అర్హులైన ప్రతి రైతు లబ్ధి పొందేలా చూడాలన్నారు. వ్యవసాయ శాఖతో పాటు ఇతర పశు సంవర్గక, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ తదితర శాఖలతో సమన్వయము చేసుకుని ప్రభుత్వ పథకాల కింద ఎంపికైన లబ్ధిదారులకు సకాలంలో రుణాలు అందించి స్వయం ఉపాధికి చేయూతని వ్వాలని హితవు పలికారు. రుణాలు తీసుకున్న వారు యూనిట్లు స్థాపించారా లేదా అన్నది నిశితంగా పరిశీలించాలని సంబంధిత అధికారులకు సూచించారు. సమావేశం నాటికి పరిస్థితిలో స్పష్ట మైన మార్పు కనిపించాలన్నారు. స్వయం సహాయక సంఘాలకు పూర్తి స్థాయిలో లింకేజీ రుణాలు పంపిణీ చేయాలని, సబ్సిడీ రుణాల పంపిణీలో జాప్యం చేయవద్దని సూచించారు. వీధి వ్యాపారులకు విరివిగా ముద్ర రుణాలతో పాటు స్టాండ్ అప్ ఇండియా కింద రుణాలు అందించాలన్నారు. స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో గ్రామీణ ప్రాంత యువతకు స్వయం ఉపాధి కోర్సుల్లో అందిస్తున్న శిక్షణను విజయవంతంగా పూర్తి చేసుకున్న అర్హులైన అభ్యర్థులకు యూనిట్ల స్థాపన కోసం రుణాలు అందించేందుకు బ్యాంకర్లు చొరవ చూపాలన్నారు. ఈ సమావేశంలో ఆర్.బి.ఐ ఏజీఎం పృథ్వీ, డీఆర్డీఓ సాయిగౌడ్, లీడ్ బ్యాంక్ జిల్లా మేనేజర్ అశోక్ చవాన్, నాబార్డు ఏజీఎం ప్రవీణ్ కుమార్, మెప్మా పీ.డీ రాజేందర్, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, బ్యాంకర్లు పాల్గొన్నారు.

కనకదుర్గమ్మ దేవాలయంలో సరస్వతి పూజ ..

అన్నదానంలో పాల్గొన్న కార్పొరేటర్ రోజా దేవి రంగారావు

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

శేర్లింగంపల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ డివిజన్ సుమిత్రానగర్ లోని కనకదుర్గమ్మ దేవాలయం దగ్గర జరిగిన సరస్వతి పూజ అన్నదాన కార్యక్రమంలో స్థానిక నాయకులు భక్తులతో కలిసి పాల్గొన్న కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు.. రోజా దేవి

మాట్లాడుతూ కనకదుర్గమ్మ దేవాలయం అన్నదాన కార్యక్రమానికి సహకరించిన భక్తులందరికీ సన్మానించి అమ్మవారి దేవాలయం నకు వచ్చిన భక్తులు అందరికీ అలాగే సహకరించిన అందరికీ కూడా అమ్మ ఆశీర్వాదాలు ఉండాలని మనసారా కోరుకుంటున్నాను అని అన్నారు.

ఘనంగా ఆశ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు

సహాయ కార్యదర్శి బాలపురం రాజశేఖర్

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

కూకట్ పల్లి నియోజకవర్గం బాలానగర్ లోని అంబెద్కర్ భవనంలో ఆశ వర్కర్స్ యూనియన్ సీఐటీయూ అనుబంధ సంఘము ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు జరుపుకున్నారు. ఈకార్యక్రమంలో సీఐటీయూ మేడ్చల్, మల్కాజిగిరి జిల్లా సహాయ కార్యదర్శి బలాపురం రాజశేఖర్, ఆశ వర్కర్స్ యూనియన్ నాయకురాలు సబియా పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ బతుకమ్మ పండుగ అంటేనే ఆడపిల్లల పండుగ బతుకమ్మ అంటే మా అడపిల్లనను బతకనివ్వండి అని అన్నారు . ఆడ పిల్లలను పుట్టనిద్దాం, బతుకనిద్దాం, చదవనిద్దాం, ఎదగనిద్దాం అని మాట్లాడారు. మహిళలు లేనిదే సమాజమే లేదని, అలాంటి మహిళలను భూమి మీద అడుగు పెట్టకుండానే ఆడపిల్ల అని తెలియగానే భూమి మీదికి రాకుండా చేస్తున్నారు. అందుకే దేశంలో రోజురోజుకీ

ఆడపిల్లల సంఖ్య తగ్గుతూ వస్తుంది. ఈ బతుకమ్మ పండుగ సందర్భంగా ఆడపిల్లలని అన్ని రంగాలలో ముందుకు నడిపించాలని సామాజిక, రాజకీయ, ఆర్థిక రంగాలలో ముందుకు నడవాలని మహిళా సోదరీ మణులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో విజయ, మంజుల, పద్మావతి, రుక్మిణి, సోమలత, సువాసిని, సర్వత తదితరులు పాల్గొన్నారు.

నూతన సీఐ అశోక్‌ను మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించిన మైనార్టీ యువకులు

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ

బాన్సువాడ పట్టణ నూతన సీఐ అశోక్‌కు సంగమేశ్వర్ కాలనీ మైనార్టీ యువకులు మర్యాదపూర్వకంగా కలిసి పూలమాల, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలో శాంతి భద్రతల పరిరక్షణకు తమ వంతు కృషి చేస్తామని వారి పేర్కొన్నారు. బాన్సువాడ పట్టణ నూతన సీఐగా పదవీ భాధ్యతలు స్వీకరించిన అశోక్ ను స్వాగతిస్తూ, అభినందనలు, శుభాకాంక్షలు, తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంగమేశ్వర్ కాలనీ మైనార్టీ యువ నాయకుడు మహ్మద్ యూన్యూస్, తదితరులు, పాల్గొన్నారు.

రాష్ట్ర పీఆర్టీయూ అసోసియేట్ అధ్యక్షుడిగా శంకర్ జాదవ్

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఎడపల్లి మండలం దుబ్బతండా గ్రామంలో గ్రామానికి చెందిన శంకర్ జాదవ్, పిఆర్టియూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులుగా నియామకం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఎడపల్లి మాజీ సర్పంచ్ శంకర్ నాయుడు తోపాటు ఎమ్మార్పీఎస్ జిల్లా మాజీ అధ్యక్షులు దల్లా సురేష్, దుబ్బతండా మాజీ సర్పంచ్ దశరథ్ ల ఆధ్వర్యంలో బుధవారం పూలమాలలతో శాలువాలతో ఘనంగా సత్కరించి, సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... మంచికి మారుపేరుగా మారిన శంకర్ యాదవ్ అందరిని ఆత్మీయంగా పలకరించే వ్యక్తిత్వం గల స్వభావం తస్వాన్నాన్ని కట్టుబడ్డిందని భవిష్యత్తులో మారేఎన్నో

ఉన్నత పదవులు అందుకోవాలని గ్రామ యువకులు శంకర్ జాదవ్ ను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని వారన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు భీమ్సు,మాంగ్య,లక్ష్మణ్, గోపాల్, సంతోష్, రమేష్, ప్రేమ్ దాస్, బాలు శివాజీ, తదితరులు పాల్గొన్నారు.

అమ్మవారి సేవలో అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నగరంలో పలు డివిజన్ లోని దేవి మండపాల్లో నిర్వహించిన అన్నదానం, పూజ కార్యక్రమాలకు నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు దేవి నవరాత్రుల సందర్భంగా ఇందూర్ నగరంలో అంగరంగ వైభోవంగా అమ్మవారి ఉత్సవాలు నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. తెలంగాణాలో దసరా, దేవి నవరాత్రులకు ప్రతేక స్థానం ఉందన్నారు. చెడు పై సాధించిన విజయానికి గుర్తుగా దసరా జరుపుకోవడం, దసరా పండుగకు ముందు అమ్మవారి ఉత్సవాలు నిర్వహించి భక్తి శ్రద్ధలతో ఒక్కో రోజు, ఒక్కో రూపంలో అమ్మవారిని అలంకరించి భక్తులకు దర్శనం ఇవ్వడం ప్రతేకం అన్నారు. అమ్మ ఆశీర్వాదంతో ఇందూర్ జిల్లా ప్రజలందరు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని వేడుకున్నారు. అనంతరం వివిధ డివిజన్లో ఏర్పాటు చేసిన అన్నదానాలలో పాల్గొని భక్తులకు ఆయన వడ్డించారు. ఈ కార్యక్రమంలో అమ్మవారి మండపం నిర్వాహకులు, భక్తులు, బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సరస్వతి అమ్మవారి పల్లకి మోసిన పోచారం శ్రీనివాస్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ

బాన్సువాడ పట్టణంలోని శ్రీ జ్ఞాన సరస్వతి దేవి ఆలయంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఏడవ రోజు శ్రీ సరస్వతి దేవి అమ్మ వారిగా భక్తులకు దర్శనమిచ్చారు,ఈ సందర్భంగా సతి సమేతంగా అమ్మ వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహా దారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు, పోచారం శ్రీనివాసరెడ్డి దంపతులు. ఈ పూజ కార్యక్రమంలో పోచారం శంభు రెడ్డి దంపతులు, బాన్సువాడ పట్టణ నాయకులు, ప్రజాప్రతినిధులు, తదితరులు, పాల్గొన్నారు.

పట్టణ అభివృద్ధి కమిటీ అధ్యక్షులుగా గంగాధర్ రావు పట్వారి

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ పట్టణంలోని మహాలక్ష్మి ట్రస్ట్, గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులుగా జిల్లా కేంద్ర సహకార బ్యాంకు మాజీ అధ్యక్షులు గంగాధర్ రావు పట్వారి గెలుపొందారు. బుధవారం జరిగిన ఎన్నికలల్లో తన సమీప ప్రత్యర్థి రుద్ర సత్యనారాయణ పై ఆరు ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. అరవై ఆరు మంది సభ్యులు గల ట్రస్ట్ లో ఎన్నడు లేని విధంగా ఈ ఏడాది పోటీ ఏర్పడి ఎన్నికలు నిర్వహించారు. గంగాధర్ రావు పట్వారి కి 35ఓట్లు రాగా, సమీప ప్రత్యర్థి రుద్ర సత్య నారాయణకు 29ఓట్లు వచ్చాయి. గంగాధర్ రావు పట్వారీ గెలుపొందినట్లు ఎన్నికల కమిటీ ప్రకటించింది. ఉపాధ్యక్షులు గా సూర లింగంకు 32, ఉడ్మీర్ సాయిలు కు 32ఓట్లు వచ్చాయి. ప్రధాన కార్యదర్శి బీర్మార్ శంకర్‌కు 36ఓట్లు వచ్చాయి. సంయుక్త కార్యదర్శి పీరాపురం చిన్న పోశెట్టికి34 ఓట్లు వచ్చాయి. కోశాధికారిగా గమరపేట శ్రీనివాస్ కు 34 ఓట్లతో గెలుపొందారు. మరో ఎనిమిది మంది ఎగ్జిక్యూటివ్ సభ్యులుగా ఎన్నికల్లో గెలిచారు.

ఎన్నికల నిర్వహకులుగా న్యాయవాది పోశెట్టి. లోల శంకర్, ఎంబెల్లి శంకర్, సాయిలు, అజయ్ కుమార్, అబ్బయ్య వ్యవహరించారు. ఈ సందర్భంగా గెలుపొందిన మహాలక్ష్మి ట్రస్ట్ కమిటీ ప్రతినిధులకు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మున్సిపల్ కౌన్సిలర్ తూము శరత్ రెడ్డి పూల మాలలు వేసి ఘనంగా సన్మానించారు.

ఫిజియోథెరపీ క్యాంపు

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

చింతకాని మండల పరిధిలోని లచ్చగూడెం హై స్కూల్ ప్రాంగణంలో గల భవిత కేంద్రంలో శరీరక వైకల్యం గల చిన్నారులకు ఫిజియోథెరపీ క్యాంపు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఫిజియోథెరపీ డాక్టర్ జీ వసంత, ఐకార్పిలు కే. ఎస్.కృష్ణారావు, భూక్య దస్సీ, అంగనవాడి ఉపాధ్యాయురాలు గూని,రమాదేవి శారీరక వైకల్యం గల చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ ఉద్యోగాలు పొందిన మండల వాసులు

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ప్రభుత్వ ఉపాధ్యాయ ఉద్యోగం సాధించాలనే లక్ష్యంతో పోటీ ప్రపంచంలో అనుకున్నది సాధించారు. ఎడపల్లి మండలంలో ముగ్గురు యువకులు, ఇద్దరు యువతులు ఇటీవల ప్రకటించిన డీఎస్సీ ఫలితాల్లో ఉద్యోగాలు సాధించి ఔరా అనిపించుకున్నారు.అందులో జాన్కంపేట్ గ్రామానికి చెందిన వెంకటయెగి శ్రీకాంత్, ఉప్పు వినోదలకు ఉపాధ్యాయ ఉద్యోగాలు రాగా వారి కుటుంబాలు ఆనందంలో మునిగిపోయాయి.అలాగే మంగళ్ళహోర్ గ్రామానికి చెందిన ఉద్యోగి వినీల, ఎడపల్లికి చెందిన గోగు రవికుమార్, బాపూనగర్ కు చెందిన నగుసూరి విజయ్ కుమార్ లు మెరుగైన ర్యాంకులు సాధించి ప్రభుత్వ ఉపాధ్యాయులుగా ఎంపికకయ్యారు.మొత్తం ఎడపల్లి మండలం నుండి ఐదుగురికి ప్రభుత్వ ఉద్యోగాలు లభించడంతో వారి వారి కుటుంబ సభ్యులు, గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేస్తూ అభినందించారు. ప్రభుత్వ ఉద్యోగాలు సాధించి పలువురు యువతీ యువకులకు ఆదర్శంగా నిలివారని

కొనియాడారు.

ఎడపల్లి మండల గోసంగి సంఘం భవన నిర్మాణానికి భూమి పూజ..

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఎడపల్లి గోసంగి కుల సంఘం ఆధ్వర్యంలోఎడపల్లి మండల కేంద్రంలో గోసంగి సంఘం భవన నిర్మాణానికి బుధవారం భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు బంజ కామన్న, మాజీ ఎంపిటిసి షేక్ జానీర్ బాబా గోసంగి సంఘం రాష్ట్ర అధ్యక్షులు గంధం రాజేష్ లు పాల్గొని భవన నిర్మాణానికి భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా గోసంగి కుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు గంధం రాజేష్ మాట్లాడుతూ. .మాజీ మంత్రి,బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి సంఘ భవననిర్మాణానికి నిధులు మంజూరు చేయించాలని ఈ సందర్భంగా స్థానిక నాయకులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఎల్లయ్య యాదవ్, తాజామాజీ ఉపసర్పంచ్ ఆకుల శ్రీనివాస్,

రాజుగుప్తా,గోసంగి నాయకులు చిత్తర సాయిలు, సదుల పీరేశం,నిరగొండ రాజేష్, నిరగొండ శ్రీనివాస్, సదుల రాములు, సదుల గంగాధర్, చిత్తర చిన్న సాయిలు, నిరగొండ లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

అప్పుడు ఎస్సీ ఇప్పుడు ఎస్టీ

టైమ్స్ ఆఫ్ వార్త - సూర్యాపేట

సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్ మండలంలోని బూరుగడ్డ గ్రామంలో 2019 నవంబర్ నుంచి ఫిబ్రవరి 2020 వరకు 36 ఎకరాల 23 గుంటల ప్రభుత్వ భూమిని ధరణి ఆపరేటర్ కుటుంబ సభ్యులకు ఇతరుల పేరున ఎల్‌ఎంఆర్ పోర్టలర్‌లోకి మార్చిడి చేసిన విషయంలో హుజూర్‌నగర్ అప్పటి తహశీల్దార్ పద్మావతి జయశ్రీపై పోలీసులు విచారణ చేసి బుధవారం స్థానిక కోర్టులో హాజరు పరచారు. అరెస్ట్ చేసి 145రూల పాటు రిమాండ్‌కు తరలించినట్లు కోర్టు తీర్పునిచ్చింది. ఈ సంఘటనలో ఇప్పటికీ ఆపరేటర్ జగదీప్‌ను సస్పెండ్ చేసిన విషయం విధితమే. ప్రస్తుతం తహశీల్దార్ జయశ్రీ అనుములు మండలం తహశీల్దార్‌గా పని చేస్తుంది. జయశ్రీని రిమాండ్‌కు తరలించడంతో స్థానిక ఉద్యోగులల్లో

కొంత మందికి వణుకు మొదలైంది. తహశీల్దార్‌పై 420,406,409,120(ఓ),468,467 ఐపీసీ సెక్షన్ కింద కేసు నమోదు చేశారు.

ఎస్‌జిటి ఉపాధ్యాయురాలిగా ఉద్యోగం సంపాదించిన మమత

టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి (పోతరాజు వెంకన్న)

సూర్యాపేట జిల్లా నాగారం మండలం పసునూరు గ్రామానికి చెందిన మల్లెపాక మమతకు ఎస్‌జిటి ఉపాధ్యాయురాలుగా స్పెషల్ ఎడ్యుకేషన్‌లో ఉద్యోగం సంపాదించడం జరిగింది. మహాబూబాబాద్ జిల్లాలో ఉద్యోగం వచ్చినట్లుగా సమాచారం అందింది. ఈరోజు అనగా 9న ఎల్బీ స్టేడియం హైదరాబాదులో సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రాలు అందుకోవడం జరుగుతుంది అని కుటుంబ సభ్యులు తెలియజేశారు.

టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక

4

గురువారం 10 అక్టోబర్ 2024

అమెరికాలో తెలుగు ఆడపడుచుల బతుకమ్మ సంబరాలు

టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్:

అమెరికన్ రాయల్ ప్లాజెట్ పినిక్స్ హరిజోన్ లో తెలుగు అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం బతుకమ్మ దసరా సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సంబరాల్లో 3000 మంది మహిళా మణులు, తెలుగింటి ఆడపడుచులు పాల్గొన్నారు. గ్రూప్ వారిగా ఎత్తైన బతుకమ్మలను తయారుచేసి పోటీల్లో పాల్గొన్నారు. త్రిపుర సుందరి బతుకమ్మ గ్రూప్ వారికి ప్రథమ బహుమతిగా తెలుగు అసోసియేషన్ కమిటీ సభ్యులు కలిసి బహుమతి అందించారు. కమిటీ సభ్యులు మాట్లాడుతూ... మన తెలుగు సంప్రదాయాన్ని, కీర్తి ప్రతిష్టలను, పాటించుకుంటూ అమెరికా దేశంలో మేమందరం నివసిస్తున్నామని తెలిపారు. మన తెలుగు సంప్రదాయాలను ఇక్కడ కూడా మేము ఘనంగా నిర్వహించుకుంటూ, బతుకమ్మ సంబరాలు ప్రతి సంవత్సరము నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళలు అత్యధికంగా పాల్గొన్నారు. చిన్న పెద్ద కుటుంబ సభ్యులందరం సంబరాలు జరుపుకుంటాము అని తెలియపరిచారు.

తక్కువ బరువు ఉన్న పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి..

మెడికల్ ఆఫీసర్ శాహిస్తా పిర్జోస్..

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

తక్కువ బరువు ఉన్న పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని మెడికల్ ఆఫీసర్ శాహిస్తా పిర్జోస్ సూచించారు. బుధవారం ఎడపల్లి మండలం బాపూనగర్ అంగన్వాడి కేంద్రంలో చిన్నారులకు మెడికల్ స్క్రీనింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా మెడికల్ ఆఫీసర్ శాహిస్తా పిర్జోస్ మాట్లాడుతూగర్భిణీ బాలింతలు మహిళలు చిన్నారులకు పౌష్టికాహార ప్రాముఖ్యతను తెలియజేశామన్నారు. పౌష్టికాహారం వల్ల కలిగే లాభాలను తీసుకోకపోవడం వల్ల కలిగే నష్టాలను వివరించామని చెప్పారు.అలాగే గర్భిణీ బాలింతలకు పిల్లల తల్లులకు తీసుకోవలసిన ఆహారం గురించి ఆరోగ్యపరంగా తీసుకోవాల్సిన శ్రద్ధ గురించి క్షుణంగా వివరించారు.తల్లులకు మహిళలకు చిన్నారులకు ఏమైనా సమస్యలు వచ్చినట్లయితే వెంటనే అంగన్వాడీ ఉపాధ్యాయురాలు,ఆశావర్కర్ దృష్టికి తీసుకొని వచ్చి సమస్యను పరిష్కరించు కోవాలన్నారు. పిల్లలకు సరైన సమయంలో పౌష్టికాహారం ఆహారం అందించాలన్నారు. ఎడపల్లి మండల సూపర్వైజర్ విజయరాణి మాట్లాడుతూ... అంగన్వాడి కేంద్రాల ఉపాధ్యాయుల సమయపాలన పాటించి, చిన్నారి బాల బాలికలకు పూర్వ ప్రాథమిక విద్యాస్థాయి బోధనాతో పాటు ఆట పాటలను నేర్పించాలని అన్నారు. పిల్లల ఆరోగ్యం పట్ల అంగన్వాడి ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి సారించాలి. పిల్లల బరువును ఎత్తును ఎప్పటికప్పుడు తూకం చేయాలన్నారు.అంగన్వాడి కేంద్రానికి వచ్చి చిన్నారుల పట్ల ఉపాధ్యాయులు నాణ్యమైన పౌష్టికాహారం అందించాలన్నారు. బరువు తక్కువగా ఉన్న పిల్లలకు అంగన్వాడి కేంద్రంలో ఇచ్చే బాలామృతం చాలా శ్రేష్టమైందన్నారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ పద్మ, అంగన్వాడి టీచర్ లలిత, ఆశవర్కర్ రంగమ్మ, తదితరులు పాల్గొన్నారు.

విలీన సభ పోస్టర్ల ఆవిష్కరణ

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

ఐ.ఎఫ్.టీ.యును టీ.యు.సీ.ఐలో విలీనం చేస్తూ ఈనెల 20న హైదరాబాదులో జరిగే విలీన సభ ప్రచార పోస్టర్లను ఐ.ఎఫ్.టీ.యు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని క్రామిక నగర్ లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఐ.ఎఫ్.టి.యు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎం. ముత్తెన్న, ఎం. సుధాకర్ మాట్లాడుతూ పాలక ప్రభుత్వాలు ముఖ్యంగా మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం గత పదేళ్లుగా కార్మిక వ్యతిరేక విధానాలను వేగంగా అమలు చేస్తుందన్నారు. దేశ సంపదను, కార్మికుల జీవితాలను కార్పొరేట్ కంపెనీలకు తాకట్టు పెడుతుందన్నారు. మోదీ ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టడానికి బలమైన కార్మిక ఉద్యమ నిర్మాణం అవసరమన్నారు. ఈ నేపథ్యంలోనే ఇప్పటికే 17 రాష్ట్రాల్లో కార్మికుల పక్షాన పోరాడుతున్న టి.యు.సి.ఐ లో ఐ.ఎఫ్.టి.యు ను విలీనం చేస్తున్నామన్నారు. రాష్ట్రంలో దేశంలో కార్మికుల హక్కుల కోసం కనీస వేతనాల అమలుకోసం కార్మిక వ్యతిరేక 4 లేబర్ కోడ్ ల రద్దు కోసం మరింత విప్లవ స్ఫూర్తితో పోరాడ తామన్నారు. ఇప్పటికే దేశ రాజధాని ఢిల్లీలో రెండు కార్మిక సంఘాల విలీనం జరిగిందన్నారు. రాష్ట్రంలో ఈనెల 20న హైదరాబాదు, సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో విలీన సభ నిర్వహిస్తున్నామన్నారు. ఈ సభకు జిల్లాలో వివిధ రంగాల్లో పనిచేస్తున్న కార్మికులు విచ్చేసి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐ.ఎఫ్.టీ.యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం. నరేందర్, జిల్లా ఉపాధ్యక్షుడు ఎం. వెంకన్న, డి. రాజేశ్వర్, జిల్లా సహాయ కార్యదర్శులు బి. మల్లేష్, ఆర్. రమేష్ జిల్లా నాయకులు బి. మురళి, సాయి కుమార్, సత్తెక్క తదితరులు పాల్గొన్నారు.

దుర్గాదేవీ మండపాల వద్ద యజ్ఞ హెూమాలు..

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

దుర్గామాత మండపాల వద్ద శరన్నవ రాత్రి ఉత్సవాలను నిర్వాహకులు ఘనంగా నిర్వహిస్తున్నారు. 7వ రోజు దుర్గాదేవీ.. కాళికా మాత,సరస్వతీ దేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు.బుధవారం మండల కేంద్రంతో పాటు జానకంపేట్ ,మంగల్పాహాడ్, దుబ్బతండా, ఏతర్క్యాంప్, రాజాకలాన్ తదితర గ్రామాల్లో దుర్గా మాత మండపాల వద్ద వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య హెూమం,యజ్ఞం నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఉదయం, సాయంత్రం ప్రత్యేక పూజలు, కుంకుమార్చన నిర్వహించిన మహిళలు మండపాల వద్ద ప్రత్యేక పూజలు చేపట్టారు. ఆయా గ్రామాల్లో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో ఆయా గ్రామాల మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు,స్థానిక నాయకులు వందేమాతరం యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

అంబరాన్ని అంటిన బతుకమ్మ సంబరాలు

కలెక్టరేట్ బతుకమ్మతో జిల్లా కలెక్టర్, ఉద్యోగ సంఘ నాయకులు

దాండియా ఆడుతున్న అడిషనల్ కలెక్టర్ కిరణ్ కుమార్, ఉద్యోగ సంఘ నాయకులు

బతుకమ్మ పూజా కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్, అడిషనల్ కలెక్టర్లు

బతుకమ్మ సంబరంలో పాల్గొన్న మహిళా శిశు సంక్షేమ శాఖా అధికారులు, ఉద్యోగులు

రెవెన్యూ ఉద్యోగుల బతుకమ్మతో అడిషనల్ కలెక్టర్ కిరణ్ కుమార్, సంఘ నాయకుడు రామన్ రెడ్డి బృందం

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

కలెక్టరేట్ లో అధికారికంగా నిర్వహించిన బతుకమ్మ పండుగ సంబరాలు అంబరాన్ని అంటాయి. జిల్లాలోని వివిధ ప్రభుత్వ శాఖల మహిళా అధికారినిలు, ఉద్యోగులు పెద్ద ఎత్తున ఈ సంబరాల్లో పాల్గొన్నారు. రంగురంగుల పూలతో బతుకమ్మను పేర్చి అందంగా అలంకరించుకొని వచ్చారు. కలెక్టరేట్ కార్యాలయాల సముదాయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో బతుకమ్మ చుట్టూ ఆడుతూ ఉల్లాసంగా ఉత్సాహంగా గడిపారు. ఇందులో భాగంగా కలెక్టర్ కుటుంబ సభ్యులు సైతం ఈ బతుకమ్మ సంబరాల్లో పాల్గొ నడం విశేషం. అంతేకాకుండా అడిషనల్ కలెక్టర్ కిరణ్ కుమార్, రెవెన్యూ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు రామన్ రెడ్డి బృందం, డీఈవో అధ్యక్షుడు అలుక కిషన్ బృందమంతా కలిసి దాండియా ఆడుతూ అందరిని ఉత్సాహపరిచారు. ఈ సందర్భాలు అందరినీ విశేషంగా ఆకట్టుకున్నాయి.

కలెక్టరేట్‌లో ఘనంగా బతుకమ్మ సంబరాలు

గౌరీమాతకు పూజలు నిర్వహించిన కలెక్టర్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్

బతుకమ్మ పండుగను పురస్కరించుకుని గురువారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (కలెక్టరేట్) వద్ద బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఆయా శాఖల మహిళా ఉద్యోగినులు, వారి కుటుంబ సభ్యులతో కలిసి హాజరై ఈ ఉత్సవంలో భాగస్వాములయ్యారు. కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్ తదితరులు ఈ వేడుకల్లో పాల్గొని గౌరీమాతకు, రంగురంగుల పూలతో అకట్టుకునే రీతిలో ముస్తాబు చేసిన బతుకమ్మలకు సాంప్రదాయబద్ధంగా పూజలు చేశారు. అందంగా అలంకరిం చిన బతుకమ్మలు కనువిందు చేస్తూ, పూల పండుగ ప్రాధాన్య తను చాటాయి. బతుకమ్మ గీయాలను ఆలపిస్తూ మహిళా ఉద్యోగులు యువతులు, మహిళలు లయబద్ధంగా బతుకమ్మ ఆటలాడుతూ ఎంతో ఉత్సాహంగా సంబరాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో నందడి వాతావరణం నెలకొంది. కార్యాలయ పనివేళలు ముగిసినప్పటికీ ఉద్యోగినులు ఎవరూ ఇళ్లకు వెళ్లకుండా ఎంతో హుషారుగా ఈ ఉత్సవంలో పాల్గొని బతుకమ్మ వేడుక ఔన్నత్యాన్ని చాటారు. ఈ ఉత్సవాల్లో డీఆర్డీఓ, సాయిగౌడ్, టీఱీజీఎస సంఘం అధ్యక్షుడు అలుక కిషన్, రెవెన్యూ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు రమన్ రెడ్డి, కలెక్టరేట్ ఏ.ఓ. ప్రశాంత్, వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

కన్నిరామ్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

ధర్మ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు మహిపాల్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

ధర్మ సమాజ్ పార్టీ నిజామాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బహుజన నాయక్ కాన్షీరాం 18వ వర్ధంతిని నిజామాబాద్ జిల్లా కేంద్రంలో పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. రాష్ట్ర కమిటీ అదేశాల మేరకు కాన్షీరామ్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ధర్మ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు మహిపాల్ మహారాజ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అణగారినవర్గాలను అధికారంలోకి తీసుకురావడానికి కాన్షీరామ్ తన జీవితకాలం పోరాడారని అన్నారు. ఒక ఓటు, ఒక నోటు నినాదంతో ఉత్తరప్రదేశ్ లో బహుజన రాజ్యాన్ని స్థాపించారన్నారు. 2006లో కాన్షీరామ్ మరణానంతరమ్ ఆయన ఆశయాలను ముందుకు తీసు కువెళ్ళడానికి, బహుజనులను రాజ్యాధికారం వైపు నడిపి ంచడానికి ధర్మ సమాజ్ పార్టీని డాక్టర్ విశారదన్ మహారాజ్ స్థాపించారని తెలిపారు. ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో రానున్న పది సంవత్సరాల్లో బహుజన రాజ్యం స్థాపిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు (మ్రీమ్, జిల్లా కమిటీ సభ్యులు ప్రశాంత్, రమేష్, వివిధ మండలాల అధ్యక్షులు మహేష్, నిశాంత్, కిషన్, వివిధ మండలాల నాయకులు పాల్గొన్నారు.

ట్రాక్టర్‌ను ఢీకొట్టిన ఆర్టీసీ బస్సు

ట్రాక్టర్ డ్రైవర్ సుంకరి శ్రీనివాస్

గాయపడిన అర్టిసి బస్ డ్రైవర్

ఇద్దరికి తీవ్ర గాయాలు, 10 మందికి స్వల్ప గాయాలు

క్షతగాత్రులకు ఎంజీఎంలో చికిత్స

టైమ్స్ఆఫ్ వార్త-వర్ధన్నపేట:

ట్రాక్టర్ ను ఆర్టీసీ బస్సు ఢీకొట్టడంతో ఇద్దరు తీవ్రంగా గాయపడిన ఘటన వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం కట్రాల గ్రామ శివారులో బుధవారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. తొర్రూరు నుంచి వరంగల్ కు వెళ్తున్న ఆర్టీసీ బస్సు, కట్రాల గ్రామ శివారులోని పెట్రోల్ బంక్ సమీపంలో ట్రాక్టర్ ను బలంగా ఢీకొట్టింది. ఇల్లంద వైపుగా వెళ్తున్న ట్రాక్టర్, పెట్రోల్ బంకులోకి వెళ్తుండగా అటుగా వస్తున్న ఆర్టీసీ బస్సు తీవ్ర వేగంతో గట్టిగా ఢీకొట్టింది. దాంతో ట్రాక్టర్ రెండు ముక్కలైంది. ఇంజన్ భాగం తెగి రోడ్డు పక్కకు పడిపోయింది. బస్సు ముందు అద్దాలు కూడా పగిలి పోయాయి. ప్రమాదం జరిగిన బస్సులో 30 మంది ప్రయాణికులున్నారు. ఈ దుర్ఘటనలో ఆర్టీసీ బస్సు డ్రైవర్ (మధు, హన్మకొండ), ట్రాక్టర్ డ్రైవర్ (సుంకరి. శ్రీను(50)) తీవ్రంగా గాయపడడంతో వారిని ఎంజీఎంకు తరలించారు. మరో 10 మందికి స్వల్ప గాయాలయ్యాయి. బస్సు డ్రైవర్ అతివేగంతో నడపడం వల్లే ఈ ప్రమాదం జరిగిందంటూ సుంకరి శ్రీను కుమార్తె నీరటి మౌనిక పోలీసులకు ఫిర్యాదు చేశారు. బస్సు డ్రైవర్ పై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు.

కాళరాత్రి అలంకరణలో అమ్మవారు

టైమ్స్ఆఫ్ వార్త-బనవోలు:

అయినవోలు శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థాన ఉప దేవాలయమైన శ్రీ భ్రమరాంబిక అమ్మవారి దేవాలయంలో శ్రీ భ్రమరాంబిక అమ్మవారి ఏడవరోజు కాళరాత్రి అలంకార ములో భక్తులకు దర్శనమిచ్చారు. కాళరాత్రి పూజ, నిత్యాహ్నికము, శ్రీ సూక్త పారాయణము, మహానైవెద్యము, నీరాజన మంత్ర పుష్ప తీర్థప్రసాద వితరణ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కార్యనిర్వహణాధికారి అర్జంకి నాగేశ్వర్ రావు, ఉప ప్రధాన అర్చకులు పాతర్లపాటి రవీందర్, ముఖ్య అర్చకులు బనవోలు మధుకర్ శర్మ, వేద పారాయణ విక్రాంత్ విశాయక్ జోషి, అర్చకులు నందనం భాను ప్రసాద్ శర్మ, పాతర్లపాటి నరేష్ శర్మ, నందనం మధు శర్మ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర పదవులకు ఎడపల్లి మండల ఉపాధ్యాయులు ఏకగ్రీవం..

టైమ్స్ ఆఫ్ వార్త -ఎడపల్లి

పీఆర్టీయూ టీఎస్ రాష్ట్ర నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నిక య్యారు. హైదరాబాద్‌లో జరిగిన అనంఘం 35వ రాష్ట్ర కౌన్సిల్ సమావేశాలు రెండు రోజులపాటు నిర్వహించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్సీ కూర రఘోత్తంరెడ్డి సమక్షంలో నూతన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులను, కార్యవర్గాన్ని, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులను ఎన్నుకున్నారు. ఈమేరకు రాష్ట్రస్థాయి పదవులకు ఎడపల్లి మండలానికి చెందిన ఉపాధ్యాయులు ఎంపికయ్యారు. రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులుగా కర్నపల్లి హైస్కూల్లో పనిచేస్తున్న శ్రీనివాస్ రెడ్డి, జాన్సంపేట్ హైస్కూల్లో పనిచేస్తున్న సాదిక్, ఎడపల్లి ఉర్దూ మీడియంలో పనిచేస్తున్న ఫరీద్ లు ఎంపిక కాగా రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ప్రదీప్, రామారావు,నీలకుమారిలు ఎంపికయ్యారు. అలాగే రాష్ట్ర కార్యదర్శిగా ఎడపల్లి ఎంపీపీఎస్ ఉపాధ్యాయుడు శ్రీధర్ లు ఎంపికయ్యారు.ఈ సందర్భంగా రాష్ట్ర స్థాయి పదవులకు ఎంపికైన వారికి ఎడపల్లి పీఆర్టియూ సంఘ నాయకులు,ఉపాధ్యాయ సభ్యులు శు భాకాంక్షలు తెలియజేశారు.

మండల డిఎస్పి నూతన కమిటి ఎన్నిక

టైమ్స్ ఆఫ్ వార్త -మాక్లూర్

మాక్లూర్ మండల ధర్మసమాజ్ పార్టీ(డియస్పి)సమావేశం మాక్లూర్ కేంద్రంలో ర్యాలు చేసి నూతన కమిటిని బుధవారం ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ధర్మసామాజ్ పార్టీ అధ్యక్షులు మహిపాల్ హాజరయ్యారు.ముందుగా కాన్షిరామ్ 18 వ వర్ధంతిని పురస్కరించుకొని ఆయన చిత్రాలానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. మండల డియస్పి నూతనకమిటి అధ్యక్షులుగా పులూరి కిషన్, ఉపాధ్యక్షులుగా లోసారంపతీష్, ప్రధానకార్యదర్శిగా సరికెల శ్రీహరి, (శ్రీకాంత్,కోశాధికారి మహేష్, కార్యదర్శులుగా శ్రావణ్, ప్రకాష్ ,ప్రత్యేక సలహాదారులుగా గంగాధర్, సాయన్న, కమిటి సభ్యులుగా నర్సయ్య, అభిలాష్, మనీష్ ఎన్నికయ్యారు.

సరస్వతి మాతగ భక్తులకు దుర్గామాత దర్శనం

చిన్నపిల్లకు వ్రాతపుస్తకాలు పెన్నులు పంపిణి

టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్

సరస్వతి మాతగా భక్తులకు, దుర్గామాత దర్శనమిచ్చారు. నిర్వహణ కమిటి చిన్నపిల్లకు వ్రాత పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేసింది .దుర్గానవరాత్రులుగా సందర్భంగా మాక్లూర్ గ్రామంలో నెలకొన్న దుర్గామాత సన్నిధానంలో యువజన కమిటి, దుర్గసన్నిధికి వచ్చిన చిన్నపిల్లలకు,విద్యార్థులకు పెన్నులు నోట్ బుక్కులు దుర్గ మాలధారుల చే పంపిణి చేయించారు. కార్యక్రమంలో ఆలయకమిటి కమిటి సభ్యులు, రమణ రావు సర్పయ్య విష్ణు గౌడ్ సాయి ప్రదీప్, వెంకటరమణ,రత్నాకర్ రావు, నరేష్,సందీప్ యాదవ్, పురుషోత్తం గౌడ్,అనిల్,బి.మనోహర్, మనోహర్ యాదవ్. మాలదారణ సాములు, తదితరులు పాల్గొన్నారు.

టైమ్స్ ఆఫ్ వార్త
5
తెలుగు దినపత్రిక
గురువారం 10 అక్టోబర్ 2024

కేసీఆర్ విద్యాశాఖను పట్టించుకోలే

మొదటిపేజీ తరువాయి

ఉపాధి హామీ పనికి వెళ్లే వారు, ఒక పూట తిని, తినకుండా పేరలు తాళి, పుస్తెలమ్ము ప్రయివేటు స్కూళ్లకు పిల్లలను పంపిస్తున్నారు. సర్కార్ బడులకు పంపిస్తే బంరుపల్ల ముందు నామోషీగా భావిస్తున్నారు. కొత్తగా నియమితులైన ప్రభుత్వ ఉపాధ్యాయులే ఈ పరిస్థితికి కారణాలను అన్వేషించాలి. మీ సమస్యలను పరిష్కరించే బాధ్యత నాది. సర్కార్ బడుల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించే బాధ్యత మీది. ప్రభుత్వ విద్యాసంస్థలకు ఉచిత విద్యుత్ అందిస్తున్నాం. స్వయం సహాయక బృందాల ద్వారా మౌలిక పనులకు కల్పిస్తున్నాం. వారిని భవిష్యత్తులో డాక్టర్లు, లాయర్లు, ఇంజినీర్లు, శాస్త్రవేత్తలు, ఐఎఎస్, ఐపీఎస్, ప్రజాప్రతినిధులుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత మీదే. నేను ప్రభుత్వ బడిలో చదువుకున్నా. సీఎం అయ్యాను. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, కేశవరావు, కోదండరాం, మాజీ రాష్ట్రపతి అబ్దుల్‌కలాం వంటి ఎందరో ప్రభుత్వ బడిలోనే చదివారు. కాన్వెంట్ స్కూళ్లలో చదువుకోలేదు. మీలాంటి టీచర్లు చెప్పిన చదువుతోనే ఈ స్థాయికి వచ్చాం. జాతి నిర్మాతలను తీర్చిదిద్దే క్షేత్రం ప్రభుత్వ బడి. రాష్ట్రంలో గురుకులాలతో కలిపి 30 వేల ప్రభుత్వ పాఠశాలలున్నాయి. వాటిలో 24 లక్షల మంది విద్యార్థులు చదువుతున్నారు. పది వేల ప్రయివేటు పాఠశాలల్లో 34 లక్షల మంది విద్యార్థులు చదువుతున్నారు. ప్రయివేటులో మీకంటే ఎక్కువ చదువుకున్నవారు, మీకన్నా గొప్ప వక్తలు, అనుభవం ఉన్నవారు బోధిస్తున్నారా?.'అని రేవంతిరెడ్డి ప్రశ్నించారు. 'రాష్ట్రంలో వెయ్య గురుకులాలను యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ గురుకుల స్కూళ్లను 25 నియోజకవర్గాల్లో ఈనెల 11న ప్రారంభిస్తున్నాం. రూ.125 కోట్లతో 25 ఎకరాల్లో కార్పొరేట్‌కు దీటుగా విశ్వవిద్యాలయాల స్థాయిలో ఏర్పాటు చేయబోతున్నాం. 2,500 మంది విద్యార్థులు ఒకే ప్రాంగణంలో ఉంటారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదువుకోవడం గర్వంగా భావించాలి. విద్యకు బడ్జెట్‌లో రూ.25 వేల కోట్లు కేటాయించాం. 65 బడీబయట అడ్వాన్స్ లెర్నింగ్ సెంటర్లు (ఏబీసీ)గా ఆధునీకరిస్తున్నాం. రూ.400 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం, రూ.2 వేల కోట్లు టాటా కంపెనీ భరిస్తాయి. నిరుద్యోగులు, గ్రామీణ యువతకు సాంకేతిక నైపుణ్యం అందిస్తాం'అని రేవంతిరెడ్డి చెప్పారు. 'డీఎస్సీ నోటిఫికేషన్లను, ఉపాధ్యాయ నియామకాలను అడ్డుకోవాలని కొరివి దెయ్యాలు, గుంటనక్కలు యత్నించాయి. కేసులు వేసి డీఎస్సీ నోటిఫికేషన్‌ను అడ్డుకోవడానికి కుట్రలు చేశాయి. వాటిని అధిగమించి నియామక పత్రాలు ఇచ్చాం.

జిల్లా కలెక్టరేట్‌లో ఘనంగా బతుకమ్మ సంబరాలు

పాల్గొన్న కలెక్టర్ సత్య శారదా దేవి..

టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్:

వరంగల్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ప్రాంగణంలో బుధవారం జిల్లా అధికారుల సంఘం, టీఎన్జీవోస్, టీఆఇస్, వివిధ ఉద్యోగ సంఘాల ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా జిల్లాలోని అన్ని ప్రభుత్వ శాఖల నుండి మహిళా ఉద్యోగులు పెద్ద ఎత్తున తరలివచ్చి తీరొక్క పూలతో పేర్చిన బతుకమ్మలను తీసుకొని వచ్చి శాఖల వారీగా కేటాయించిన స్థలాలలో ఉంచి ఉత్సాహంగా బతుకమ్మ.. బతుకమ్మ.. ఉయ్యాలో.. అంటూ లయబద్ధంగా పాటలు పాడుతూ ఘనంగా బతుకమ్మ ఉత్సవాలను జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ సత్య శారదా దేవి బఎఎస్ మాట్లాడుతూ.. ప్రపంచంలో ఎక్కడ లేని విధంగా పూలతో ప్రకృతిని ఆరాధించే పండగ బతుకమ్మ పండుగ అని, ప్రత్యేకించి తెలంగాణలో మహిళలు జరుపుకునే అతిపెద్ద పండుగ అని తెలిపారు. వివిధ శాఖల నుండి తీసుకువచ్చిన బతుకమ్మలను సందర్శించి అన్ని శాఖల మహిళా ఉద్యోగులతో ఉత్సాహంగా బతుకమ్మ పాటలు పాడుతూ వారితో కలిసి బతుకమ్మ ఆట ఆడి ఉత్సాహంగా సంబరాలు జరుపుకున్నారు. వరంగల్ టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు గజ్జల రామ్ కిషన్ మాట్లాడుతూ ఆనవాయితీగా ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా జిల్లాలోని అన్ని శాఖల మహిళా ఉద్యోగ మహిళలందరూ పెద్ద ఎత్తున తరలివచ్చి బతుకమ్మ ఉత్సవాలను విజయవంతం చేసినందుకు వారికి కృతజ్ఞతలు తెలియజేస్తూ అందరికీ సద్దుల బతుకమ్మ, దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా అన్ని శాఖల నుండి తీసుకువచ్చిన బతుకమ్మలను సందర్శించి ఉత్తమ బతుకమ్మలను ఎంపిక చేసి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ శ్రీమతి సంధ్యారాణి, ఆర్డీవో కృష్ణవేణి,టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు గజ్జెల రామ్ కిషన్, ZP CO రామ్ రెడ్డి, DMHO డాక్టర్ వెంకటరమణ, జిల్లా పశు వైద్య శాఖ అధికారి డాక్టర్ బాలకృష్ణ, ట్రెజరీ అధికారి పార్థసారథి, DRDO కౌసల్య ,DWO హైమావతి, మెప్మా రేణుక, TGO జిల్లా బాధ్యులు ఫణి కుమార్,TRESSA బాధ్యులు ఇక్బాల్, రాజ్ కుమార్, రియాజ్, టీఎన్జీవోస్ జిల్లా కార్యదర్శి గాదే వేణుగోపాల్, కోశాధికారి పాలకుర్తి సదానందం, సహ అధ్యక్షులు హేమా నాయక్ ,టీఎన్జీవోస్ జిల్లా బాధ్యులు గద్దల రాజు, వంశీ, దుర్గారావు మధు చంద్ర, శంకర్నేష్, రాజేష్, పాలకుర్తి మధు రజనీకాంత్ ,రామకృష్ణ, విరంజేవి ,కిరణ్ కుమార్, గణేష్ ,కుమార్ ,సుమన్ జైత్ర, దేవేందర్ ,ఆనంద్ రావు యూసఫ్ ,రాజేశ్వరి, శ్వేత, శ్రీ కల, ప్రియాంక, రమాదేవి, నాల్గవ తరగతి ఉద్యోగుల భాను ప్రకాష్, మల్లేశం, మనీలా తదితర ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

లంచగొండి భార్యను పట్టించిన భర్త

నార్సింగి: ఉన్నతమైన ఉద్యోగం, మంచి నెలసరి జీతం, అందమైన కుటుంబంతో ఎంతో ఆనందంగా జీవించాలనుకున్న భర్త ఆశలపై నీరుజల్లి అతని ఆశలను అడియాశలు చేసింది,కట్టుకున్న భార్య. ప్రేమించి పెళ్ళి చేసుకున్న పాపానికి నిత్యం నరకం అనుభవిస్తూ ఇక తన వల్ల కాదని భార్య అవినీతి భాగోతాన్ని బట్టబయలు చేసాడు భర్త. వివరాలకు గండిపేట మండలం మణికొండ మున్సిపాలిటీలో దీతఉతూ విధులు నిర్వహిస్తున్న దివ్యజ్యోతి, అవినీతి మునుగులో లంచగొండిగా మారి విచ్చలవిడిగా కాంట్రాక్టర్లను ఇబ్బందులకు గురిచేస్తూ వారి వద్ద నుండి కోట్లాది రూపాయలు అక్రమంగా వసూలు చేస్తున్న-దని ఆమె భర్త శ్రీధర్ పేర్కొంటూ వారి ఇంట్లో పలు చోట్లలో అక్రమంగా దాచిన కోట్లాది రూపాయల డబ్బుల కట్టలను వీడియోల ద్వారా భర్త సామాజిక మాధ్యమాలలో చూపించటం స్థానికంగా కలకలం రేపింది. గత నెలలో వీరు విడాకుల కోసం న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. గత మూడు సంవత్సరాలుగా మణికొండ మున్సిపాలిటీలో విధులు నిర్వహిస్తూ, మున్సిపాలిటీలో అభివృద్ధి పనుల కోసం కేటాయించిన కోట్లాది రూపాయలను ఇష్టానుసారంగా తనకు నచ్చిన కాంట్రాక్టర్ల ద్వారా తక్కువ మొత్తంలో టెండర్లను వేయించి, వారికే టెండర్లు దక్కేలా చేస్తూ ఆ శాఖలో ఏతి, దితఉతగా తానే ఏకచక్రాధిపత్యం మహిస్తూ, ఏకంగా మున్సిపాలిటీలో కాంట్రాక్ట్ పద్ధతిలో విధులు నిర్వహిస్తున్న మహిళా ఉద్యోగి భర్తతో కుమ్మక్కై ఆతనికే ఎక్కువ మొత్తంలో కాంట్రాక్టులు వచ్చేలా చేస్తూ కోట్ల రూపాయల సొమ్మును కాజేసేదన్నారు. అంతే కాకుండా గతంలో కౌన్సిల్ లో కోటి రూపాయలతో తీర్మానం చేస్తే దానిని నాలుగున్నర కోట్లకు చూపటంతో కొందరు కౌన్సిలర్లు కలిసి జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు కూడా చేసారన్నారు. తాను చేస్తున్న అవినీతిని బయటపెడతానని భర్త హెచ్చరించటంతో తన అవినీతి బయటపడుతుందని భావించిన తాను 3 రోజుల క్రితమే జెహెచ్ఎంసి కార్యాలయానికి ఐదిళ్ చేయించుకున్నదన్నారు. తాను ఉద్యోగం చేస్తానన్న వద్దని వారించి గోరవ చేస్తూ, కోట్ల రూపాయల డబ్బులను తన సోదరులకు అందించేదని ఆచేదన వ్యక్తం చేశాడు.

తెలంగాణ నేతలపై బీజేపీ హైకమాండ్ సీరియస్!

- సభ్యత్వ నమోదు సమాచారం చూసి బీజేపీ ఢిల్లీ పెద్దలు షాక్?
- అనుకున్నదొక్కటి ఐనది మరొక్కటి చందంగా పార్టీ సభ్యత్వ నమోదులి
- వలస నేతలకు ఆసలైన బీజేపీ నేతల మధ్య గ్యాప్?
- ఇలా ఐతే ఊరుకోమంటూ రాష్ట్ర బీజేపీ నేతలకు వార్నింగ్!
- ఈ విషయంలో ప్రస్తుతం రాష్ట్ర బీజేపీలో తీవ్ర స్థాయిలో చర్చ?



టైమ్స్ఆఫ్ వార్త-తెలంగాణ బ్యూరో చీఫ్:

దక్షిణాదిలో ఎలాగైనా పట్టు సాధించాలని బీజేపీ పెద్దలు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. ఇప్పటి వరకు దక్షిణాదిలో కేవలం కర్ణాటకలో మాత్రమే బీజేపీ చాలా బలంగా ఉంది. అంతే కాదు కర్ణాటకలో పలు మార్లు ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన చరిత్ర ఉంది. అదే సందర్భంలో మిగతా దక్షిణాది రాష్ట్రాల్లో బీజేపీకి కనీసం చెప్పుకోదగ్గ ఓటు బ్యాంకు కూడా లేదు.కానీ గత పదేళ్లుగా క్రమక్రమం గా దక్షిణాదిలో కూడా బీజేపీ ఓటు బ్యాంకును పెంచుకుంటు పోతుంది. కేంద్రంలో అధికారంలో ఉండడంతో పాటు ప్రధాని మోదీ ఛరిష్మా బీజేపీ బలపడడానికి ఉపయోగపడేంది. దీంతో కర్ణాటకతో తెలంగాణలో కూడా బీజేపీనీ బలపర్చడానికి మోదీ,అమిత్ షా ద్వయం వ్యూహాలు అమలు చేస్తున్నారు. గత పదేళ్లుగా తెలంగాణలో కూడా బీజేపీ చాలా బలం పుంజుకుంది. ప్రస్తుతం తెలంగాణలో బీజేపీకి 8 మంది ఎంపీలు, 8 మంది ఎమ్మెల్యేలు ఉన్నారంటే ఆ పార్టీకి ప్రజల్లో పెరిగిన బలం సూచిస్తుంది. ఇదే సందర్భంలో బీజేపీనీ మరింత బలపర్చడానికి బీజేపీ పెద్దలు శతవిధాలా ప్రయత్నిస్తున్నారు. అంది వచ్చిన అవకాశాన్ని వినియోగించుకొని వచ్చే ఎన్నికల్లో ఎట్టి పరిస్థితుల్లో తెలంగాణలో అధికారాన్ని చేపట్టడమే లక్ష్యంగా బీజేపీ హైకామండ్ పావులు కదుపుతుంది.బీజేపీ పెద్దల ఆలోచన తతివధంగా ఉంటే తెలంగాణ బీజేపీ నేతల ఆలోచన మరో విధంగా ఉంది. ఒక వైపు పార్టీని బలోపేతం చేయాలని హైకమాండ్ భావిస్తుంటే ఇష్టపడి నేతలు చాలా లైట్ గా తీసుకుంటున్నట్లు కనిపిస్తుంది. దానికి కారణం ఇదేవల దేశ వ్యాప్తం గా బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టింది

అనుకున్నదొక్కటి ఐనది మరొక్కటిచందంగా పార్టీ సభ్యత్వ నమోదు

దేశ మొత్తం యమ స్పీడ్ గా బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం కొనసాగుతుంటే తెలంగాణలో మాత్రం సత్తాదకన కొనసాగుతున్న తీరుతో అధిష్టానం ఆగ్రహం వ్యక్తం చేస్తున్నట్లు తెలుస్తోంది. అయితే తెలంగాణలో ఈ సారి పెద్ద ఎత్తున సభ్యత్వ నమోదు జరుగుతుందని జాతీయ బీజేపీనాయకత్వం భావించిన నేపథ్యం. ఎలాగో అక్కడ మనం రాజకీయంగా బలపడ్డాం. పలు ఎంపీ,ఎమ్మెల్యే స్థానాలు గెలుచుకున్నాం. అక్కడి ప్రజలనుంచి మనకు మంచి స్పందన వస్తుంది. దీనిని ఆసరాగా చేసుకొని భారీగా సభ్యత్వనమోదుచేయట్లాలని ఢిల్లీ నేతలు అనుకున్నారట. అయితే కేంద్ర బీజేపీ నాయకులు అనుకున్నదొక్కటి అయితే ఇక్కడ జరుగుతుంది మరొకటి.ఇక్కడ కీలక నేతలు సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చాలా లైట్ గా తీసుకుంటున్నారట.మరీ ముఖ్యం గా కొన్నిచోటకన్నాచాల్లో కనీససభ్యత్వ నమోదు జరగక పోవడంపై హైకమాండ్ తీవ్ర ఆగ్రహంగా ఉన్నట్లు సమాచారం.

సభ్యత్వ నమోదు సమాచారం చూసి బీజేపీ ఢిల్లీ పెద్దలు షాక్?

బీజేపీ సభ్యత్వ నమోదుకు సంబంధించిన పూర్తి సమాచారాన్ని ఢిల్లీ పెద్దలు తెప్పించుకున్న దానిని చూసిన ఢిల్లీ పెద్దలు షాక్ ఐనట్లు సమాచారం. సభ్యత్వ నమోదు ఇంత తక్కువగా జరగడంపై బీజేపీ పెద్దలు చాలా ఆగ్రహంగా వ్యక్తం చేశారని నేతలు చెబుతున్నారు. రాష్ట్రంలో కీలక నేతలుగా చెప్పుకుంటున్న వారి ఏరియాల్లో కూడా కనీస స్థాయిలో సభ్యత్వ నమోదు జరగకపోవడంపై అధిష్టానం తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేసిందని వార్తలు తెలంగాణ బీజేపీ ఆఫీసులో చక్కర్లు కొడుతున్నాయి. రాష్ట్ర స్థాయి నేతలుగా ముద్ర ఉన్న నేతలు కూడా ఇలా సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఎందుకు పట్టించుకోలేదని బీజేపీ నేతలు ఆరా తీసారట. బీజేపీ పెద్దలకు ఇక్కడ ఒక ఆసక్తికర అంశం తేలిందంట. పార్టీలో వలస వచ్చిన నేతల స్థాయిలో సభ్యత్వ నమోదు చాలా తక్కువగా జరిగిందట. మిగతా చోట్ల మాత్రం ఆశించిన స్థాయిలో సభ్యత్వ నమోదు జరుగుతుందని పార్టీ పెద్దలకు ఫీడ్ బ్యాక్ వచ్చింది.

ఈ విషయంలో ప్రస్తుతం రాష్ట్ర బీజేపీలో తీవ్ర స్థాయిలో చర్చ?

అయితే ఇప్పుడు ఇదే విషయంలో రాష్ట్ర బీజేపీలో తీవ్ర చర్చ జరుగుతుంది. ఢిల్లీ బీజేపీ నేతలు తెలంగాణ బీజేపీలో కొందరు వలస నేతలైన అతిగా ఊహించుకుందని వారికి ఇప్పుడు అసలు విషయం బోధపడుతుందని అసలైన బీజేపీ నేతలు చెబుతు కొరుకుంటున్నారు. పార్టీ నిర్ణాతం ప్రకారం మొదటి నుండి తాము పనిచేస్తుంటే అధిష్టానం మమ్మల్ని కాదని కొందరిని ఏరి కోరి పక్క పార్టీల నుంచి చేర్చుకుందని వారు తెగ బాధపడుతున్నారు. కనీసం వారు వస్తే వచ్చారు కాని పార్టీ కోసం కాకుండా తమ స్వంత ఎజెండా ప్రకారం పనిచేయడం పట్ల ఆ నేతలు అసంతృప్తితో ఉన్నారు. హైకమాండ్ వలస నేతలపై పెట్టుకున్న ఆశలను వారి అడియాశలు చేసారని, పార్టీలో చేరిన నాటి నుంచి వారు తమ వ్యక్తి గత పొలిటికల్ ఇమేజ్ కోసం పోరాడుతున్నారు తప్ప పార్టీ కోసం పనిచేయడం లేదని చెప్పుకుంటున్నారు. సొంత రాజకీయ లాభం కోసం పార్టీలో చేరే వారి పట్ల కొంత జాగ్రత్తగా ఉండాలని అసలైన బీజేపీ నేతలు హైకమాండ్ కు చెబుతున్నారట. ఇలాంటి నేతలను నమ్ముకుంటే కష్టమని పార్టీ కోసం పని చేసే వారిని గుర్తించి వారి సేవలను వాడుకోవాలని అసలైన బీజేపీ నేతలు అంటున్నారు.

వలస నేతలకు అసలైన బీజేపీ నేతల మధ్య గ్యాప్?

అంతే కాకుండా వలస వచ్చిన నేతల డిమాండ్లు కూడా ఆశామాషీగా ఉండడం లేదట. పార్టీలో పట్టుకోసం తీవ్రంగా ప్రయత్నాలు చేస్తున్నారట. దీంతో పాటు పదవులు కావాలని పేచీ కూడా పెడుతున్నారట. నేను చాలా సీనియర్ ను నాకు ప్రజల్లో పెద్ద ఎత్తున ఆదరణ ఉంది నాకు ఆ పదవి రావడం సముచితం అని వలస నేతలు చెబుతుకుంటున్నారుట. దీనికి సంబంధించి అధిష్టానం దగ్గర కూడా లాబీయింగ్ చేస్తున్నారట. అసలు తెలంగాణలో బీజేపీ బలపడడానికి మేమే కారణమని వాళ్లు తెగ ప్రచారం చేసుకుంటున్నట్లు సమాచారం.మరి మీరు అంత ప్రజాదరణ కలిగిన నేతలు అయితే మీ ప్రాంతాల్లో సభ్యత్వ నమోదు ఎందుకు తక్కువగా జరుగుతుందని వలసనేతల్ని, అసలైన బీజేపీ నేతలు ప్రశ్నిస్తున్నట్లు తెలుస్తోంది. దీంతో ఇదే విషయంలో వలస నేతలకు అసలైన బీజేపీ నేతల మధ్య గ్యాప్ కూడా పెరుగుతుందట అనుకున్నదొకటి అయింది మరొకటి అన్న చందంగా బీజేపీ పరిస్థితి? మొత్తంగా బీజేపీ పెద్దలు అనుకుంది ఒకటి తెలంగాణలో జరుగుతుంది మరొకటి. వలస నేతలతో పార్టీ బలోపేతం అవుతుంది అనుకుంటే పార్టీ పక్కన పెట్టి వారు సొంతంగా బలపడటానికి ప్రయత్నిస్తున్నారనే విమర్శలు వస్తున్నాయి.ఇలాంటి పరిస్థితుల్లో బీజేపీ హై కమండ్ ఏం చేయబోతుంది?తెలంగాణ బీజేపీనీ ఎలా గాడిన పెడుతుంది? వేచి చూడాల్సిందే.

ఏం కొనేటట్టులేదు.. ఏం తినేటట్టులేదు

- ఇంకెక్కడి పండుగలురా!బాబోయ్?
- పండుగ చేసుకోవడం పక్కనపెట్టి
- పెరిగిన ధరలతో ఏం తిని బ్రతకాలి?
- దసరా, దీపావళి పండుగలకు నిత్యావసరాల ధరలు షాక్!
- వంటనూనెలు కూరగాయల ధరలైతే సరే సరే!



టైమ్స్ఆఫ్ వార్త-తెలంగాణ బ్యూరో చీఫ్:

దసరా పండుగ వేళ సామాన్య, మధ్య తరగతి ప్రజలలో పండుగ వాతావరణం కనిపించని నేపథ్యం. దసరా పండుగ సందర్భంగా నిత్యవసర వస్తువుల ధరలు, నూనెల ధరలు తగ్గుతాయని భావిస్తే నిత్యవసర వస్తువుల ధరలు, నూనెల ధరలు అందుకు భిన్నంగా ఆకాశాన్ని తాకడం ప్రతి ఒక్కరికీ షాక్ కు గురిచేస్తుంది. ఇప్పటికే కూరగాయల ధరలు విపరీతంగా పెరిగి కూరగాయలు కొనుగోలు చేయాలంటేనే ప్రజలు ఇబ్బంది పడుతున్నారు.

బాగా పెరిగిన నిత్యావసరాలు, వంట నూనెలు

ఇక ఈ సమయంలో పండుగ వేళ నిత్యవసర వస్తువుల ధరలు, నూనెల ధరలతో పండుగ పూట ఎటువంటి పిండివంటలు చేసుకునే పరిస్థితి లేదని సామాన్య ప్రజలు అంటున్నారు. దసరా, దీపావళి వంటి పెద్ద పండుగల సమయంలో వంట నూనెల ధరలు భారీగా పెరిగాయి. దిగుమతులపై కేంద్ర ప్రభుత్వం సుంకం పెంచడంతో వంటనూనెల ధరలు భగ్గుమంటున్నాయి అని తెలుస్తుంది పత్రిమానియాలో యుద్ధ ప్రభావం కూడా వంట నూనెలపై పడుతుంది.

రూ .పది నుండి రూ.30ల దాకా పెరిగిన వంట నూనెల ధరలు

గత 15 రోజులుగా చూస్తే ఒక్కో కంపెనీ తమ బ్రాండ్ కిలో వంట నూనె పై పది రూపాయల నుంచి 30 రూపాయల వరకు ధరలను పెంచింది. గత రెండు సంవత్సరాల లో ఎప్పుడు లేని విధంగా వంటనూనెల ధరలు విపరీతంగా పెరగడం సామాన్య మధ్యతరగతి ప్రజలకు అశనిపాతంగా మారింది.

ఇంకా ధరలు పెరిగే అవకాశం

దసరా, దీపావళి రోజులలో మాత్రమే కాదు వంటనూనెల ధరలు మరింత పెరిగే అవకాశం ఉందని మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఇదిలా ఉండే పెరిగిన వంటనూనెల ధరల విపరత్రీతో వెళితే వేరుశనగ నూనె ధర లీటరుకు 160 రూపాయలు, రైస్ బ్రాన్ ఆయిల్ ధర లీటరుకు 135 రూపాయలు, పామోలిన్ ఆయిల్ ధర 125 రూపాయలు, అలాగే సన్ఫ్లవర్ ఆయిల్ ధర లీటరుకు 130 రూపాయలుగా ఉంది.

నిత్యావసరాల ధరలు 20 శాతం నుండి 50 శాతానికి పెంపు

ఇక నిత్యావసరాల ధరలు 20 శాతం నుండి 50 శాతానికి పెరగడంతో సామాన్య మధ్య తరగతి ప్రజలు కొనుగోలు చేయాలంటే ఇబ్బందులు పడుతున్నారు. ఇక పప్పు, ఉప్పు, చింతపండు ఇలా ప్రతి ఒక్కరికీ రేట్లు పెరిగిన నేపథ్యంలో మందిపోతున్న నిత్య అవసరాల ధరలతో ధరల బాదుడుకు లలోదిబోయాంటున్నారు.

పండుగ చేసుకోవడం పక్కనపెట్టి పెరిగిన ధరలతో ఏం తిని బ్రతకాలి?

ఇక కూరగాయలు ఏరి ముట్టుకున్నా కిలోకు 70 రూపాయల నుంచి 100 రూపాయల వరకు ఉండడం కూడా ఇబ్బంది కలిగిస్తుంది. తాజా పరిణామాలతో బియ్యం రేట్లు కూడా పెరిగి అవకాశాలు ఉన్నాయని మార్కెట్ వర్గాలు భావిస్తున్నాయి. దసరా, దీపావళి వంటి పెద్ద పండుగల వేళ కాయకష్టం చేసుకుని బ్రతికే సామాన్యులు పండుగ చేసుకోవడం పక్కనపెట్టి పెరిగిన ధరలతో ఎలా బ్రతకాలి? అన్న ఆవేదనలో కొట్టుమిట్టాడుతున్నారు.

2028 వరకూ ఉచిత బియ్యం

మొదటిపేజీ తరువాయి

కోసం రూ. 11,000 కోట్లు ఇన్వెస్ట్ చేస్తామని మంత్రి తెలిపారు.

ఇదిలా ఉండగా గుజరాత్ లోని లోథాల్‌లో నేషనల్ హెరిటేజ్ కాంప్లెక్స్ అభివృద్ధికి కూడా కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు చెప్పారు. ఇందువల్ల 22 వేల ఉద్యోగాల సృష్టి జరుగుతుందన్నారు. వివిధ దశల్లో ఈ ఎన్ఎం హెచ్ఎస్ అభివృద్ధి చేస్తామని చెప్పారు. రాజస్థాన్, పంజాబ్ సరిహద్దు ప్రాంతాల్లో 2280 కిలో మీటర్ల మేర రోడ్ల నిర్మాణానికి సైతం కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలిపినట్లు అశ్విని వైష్ణవ్ తెలిపారు. దీనికి రూ. 4406 కోట్లు ఖర్చవుతుందని చెప్పారు. ఎన్ఎంహెచ్ఎస్ ప్రాజెక్టును అభివృద్ధి చేయడానికి నిర్ణయించారు. దీనివల్ల ప్రత్యక్షంగా 15000, పరోక్షంగా 7000 ఉద్యోగాలు లభిస్తాయి. లైట్‌హౌస్ మ్యూజియం నిర్మాణానికి కూడా ఆమోదించారు. దీని మొదటి దశ నిర్మాణం 2025 నాటికి పూర్తవుతుంది.

లంకపై భారత్ ఘన విజయం

మహిళల టి20 ప్రపంచకప్‌లో భారత్ వరుసగా రెండో విజయం నమోదు చేసింది. బుధవారం (శ్రీలంకతో జరిగిన గ్రూప్ మ్యాచ్‌లో టీమిండియా 82 పరుగుల తేడాతో జయకేతనం ఎగిరే చేసింది. ఈ గెలుపుతో భారత్ సెమీఫైనల్ అవకాశాలను సజీవంగా ఉంచుకుంది. తొలుత బ్యాటింగ్ చేసిన టీమిండియా 20 ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి 172 పరుగులు చేసింది. ఓపెనర్లు షఫాలీ వర్మ, స్మృతి మంధానలు శుభారంభం అందించారు. కీలక ఇన్నింగ్స్ ఆడిన షఫాలీ 40 బంతుల్లో 4 ఫోర్లతో 43 పరుగులు చేసింది. మరోవైపు మంధాన ధాటిగా బ్యాటింగ్ చేసింది. చెలరేగి ఆడిన మంధాన 38 బంతుల్లోనే 4 ఫోర్లు, ఒక సిక్సర్‌తో 50 పరుగులు సాధించింది. ఇక కెప్టెన్ హర్మన్‌ప్రీత్ సింగ్ ఆశాలేమీ పాడుగా చెలరేగి పోయింది. లంక బౌలర్లను దీటుగా ఎదుర్కొన్న హర్మన్‌ప్రీత్ 27 బంతుల్లోనే 8 ఫోర్లు, ఒక సిక్స్‌తో 52 పరుగులు చేసి ఆజేయంగా నిలిచింది. తర్వాత బ్యాటింగ్‌కు దిగిన శ్రీలంక 19.5 ఓవర్లలో 90 పరుగులకే కుప్పకూలింది. కవిశా ధిల్హారి (21), అనుష్క (20), కాంచన (19) మాత్రమే రెండంకెల స్కోరును అందుకున్నారు. భారత బౌలర్లలో అరుంధతి రెడ్డి, శోభన మూడేసి వికెట్లను పడగొట్టారు.